ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72244

ఉదయం ★★ Regd.A-309

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు. 27-00	28-00	86-00
అర్ధ సంవత్సరానికి	రు. 14-00	15-00	19-00
మూడు నెలలకు	రు. 7-00	8-00	10-00

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

విద్యుత్పరికరాలతో
మీ అవసరాలన్నిటికీ
45471 ఫోను డయల్ చేయండి
లైట్ హౌస్ (ఇండియా)
హోటళ్ళవారికి కంట్రాక్టర్లకు రాయితీ రేట్లు
మోజంజాహీ మార్కెట్ క్రాసింగ్, హైదరాబాద్
(Saba)

110909

సంపుటి 4 : సంచిక 270 * సికిందరాబాద్ 5-7-1964 ఆదివారం * 8 పేజీలు : 7 పైసలు

ఆంక్షల తొలగింపువల్ల రాష్ట్రంలో ధరలు పెరిగే ప్రమాదం లేదు

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీకృష్ణకు హఠాత్తుగా అస్వస్థత

అసెంబ్లీ భవనంనుండి ఆసుపత్రికి తరలింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 4

రాష్ట్ర శాసనసభలో నేటి ఉదయం ప్రతిపక్షపార్టీ ఉపనాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణకు అస్వస్థత కలిగినందువల్ల ఒక గంటసేపు సభాకార్యక్రమం అంతరాయం కలిగింది.

అంబ్యులెన్సు కారును తెప్పించి శ్రీ శ్రీకృష్ణను చికిత్సనిమిత్తం హాస్పిటల్ కు పిన తరువాత సభా కార్యక్రమాలు మరల ప్రారంభమైనాయి.

నేడు ప్రశ్నోత్తర సమయంలో శ్రీ శ్రీకృష్ణ స్పీకర్ స్థానంవైపుకు వచ్చి నిలబడి స్పీకర్ గమనించారు వచ్చి నా అనుజంత ప్రశ్న అడగదలిచారా అని స్పీకర్ ప్రశ్నించారు. వడుంనొప్పివల్ల కూర్చోలేకుండా ఉన్నట్టు శ్రీ శ్రీకృష్ణ సమాధానం చెప్పారు. వెంటనే ఆయన అసెంబ్లీలోని తివాచీపైన వాలిపోయారు స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి సభాకార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేసి డాక్టరుకోసం కబురు చేశారు

దాదాపు 35 నిముషాల లోపల అంబ్యులెన్సు వచ్చింది. వెంటనే హాస్పిటల్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ శాస్త్రెనా వచ్చారు. శ్రీ శ్రీకృష్ణను పైచర్యపై పైవైద్య చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తీసుకొని వెళ్ళారు. హాస్పిటల్ నుండి డాక్టరు పద్మేశ్వరకు డాక్టరు ఎం.ఎస్ లక్ష్మీనరసయ్య శ్రీ శ్రీకృష్ణను కలిసి పెట్టి

(మిగతా 8వ పేజీలో)

కేంద్ర ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం పర్యటన

ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యాల పరిస్థితిపై ప్రభుత్వంతో చర్చలు ప్రారంభం

హైదరాబాదు జూలై 4

రాష్ట్రమంత్రులు, వ్యవసాయశాఖ అధికారులతో చర్చలు జరిపే నిమిత్తం కేంద్ర ఆహారశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఉదయం ఇక్కడికి వచ్చారు. దక్షిణమండలం ఆహార పరిస్థితికి సంబంధించిన సమస్యలను చర్చించగలమని ఆయన ప్రకటించారు.

అధికోత్పత్తి పాధనకు అనువరించ వలసిన విధానాలు, సమగ్ర విధానాన్ని రూపొందించే విషయమే కాకుండా ధరల అదుపుదల చర్యల విషయం కూడా చర్చించగలమని ఆయన ఇక్కడికి వచ్చిన వెంటనే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వివరించారు. ధరల అదుపుదలకై రాష్ట్ర ప్రభుత్వం పరిచించిన పథకంపై కూడా చర్చలు జరగగలవని ఆయన అన్నారు.

రేపుఉదయం చర్చలు పూర్తిగాగలవని ఆయన వివరించారు.

ధరలను అదుపులో ఉంచాలని రాష్ట్రాలు, కేంద్రప్రభుత్వాలు ఒకవైపు ప్రయత్నిస్తుండగా కొన్ని చోట్ల గత రెండు మూడురోజులలోను ధరలు పెరిగినవిషయం ఒకవిలేఖరి కేంద్రమంత్రి దృష్టికి కొనితెగా, ఏ ప్రదేశంలోను ధరలు పెరిగినట్లుగా తాను కూడా చదవలేదని ఆయన సమాధానం చెప్పారు.

అక్రమ నిల్వ సమస్యల నివిధంగా

(మిగతా 8వ పేజీలో)

ఉదయగిరి తాలూకాలో అగ్ని ప్రమాదం

అనేక వేల యాపాయల అస్తినష్టం

నెల్లూరు జూలై 4 (పి టి ఐ)

ఉదయగిరి తాలూకా వడ్డిపాలెం గ్రామంలో నిన్న అగ్ని ప్రమాదం సంభవించింది సుమారు 60 వేల రూపాయల విలువగల 1500 పుట్లధాన్యం కొన్ని గడ్డివాములు 112 గృహాలు అగ్నికి ఆహుతయ్యాయి 14 పశువులు మరణించాయి

ప్రాణనష్టమేమీ సంభవించలేదని తెలుస్తోంది

సందాతో పాకిస్తాన్ హైకమిషనర్ చర్చ

న్యూఢిల్లీ, జూలై 4

పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుసేన్ నేడు హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాను కలుసుకొని ఉభయ దేశాలలో మైనారిటీల భద్రతను గురించి చర్చించారు.

రాజకీయాలనుండి నిష్క్రమణకు కైరాన్ నిర్ణయం

చండీఘడ్, జూలై 4 (యు ఎన్ ఐ)

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ రాజకీయాలనుండి విరమించి వ్యవసాయం చేసుకుంటూరని ఢిల్లీనుండి వెలువడిన వార్తను ఆయన నేడు ధ్రువపరచారు

నేపాల్‌లో పదవుల మార్పులు

ఖాట్మండూ, జూలై 4 (పి టి ఐ)

నేపాల్ రాజు మహేంద్ర నేడు రాజ్యసభ అధ్యక్షుడైన శ్రీ రవి కిషోర్ పాండ ఆధ్వర్యంలోని రాజ్యసభ సభ్యత్వంనుండి తొలగించారు కారణాలు తెలపలేదు అదేసమయంలో ప్రధాని డాక్టర్ తులసీగిరి ఒక ప్రకటన రేపు నేషనల్ పంచాయత్ అధ్యక్షుడు శ్రీ బి బి భండారీ మంత్రివర్గంలో చేర్చుకున్నట్టు తెలిపారు.

సింగరేణి గనుల అభివృద్ధికి మూలధనం కొరతలేదు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 4

యంత్రాల దిగుమతికి అవసరమైన విదేశమారకం మంజూరుకాక పోవడమే సింగరేణి బొగ్గుగనుల విస్తరణ కార్యక్రమానికి అవరోధంగా ఉన్నదన్న వాదాన్ని నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఖండించారు.

ఈ విషయంపై అనేక ప్రశ్నలకు ముఖ్యమంత్రి జవాబు చెబుతూ పార్టీకి రకి యంత్రాలు ఇతర సామగ్రి కొనుగోలుకుగాను కేంద్ర ప్రభుత్వం 1961 ఏప్రిల్ మొదలు 1964 ఫిబ్రవరి వరకు 880 లక్షల రూపాయల మేరకు విదేశ మారకం మంజూరు చేసినదని తెలియ చేసారు

మంజూరైన యావత్తు సొమ్మును వినియోగించేటట్టు ఆయన పేర్కొన్నారు.

విదేశ మారకం మంజూరు కాలేదన్న కారణంగా గనులలో ఉత్పత్తి కార్యక్రమం కుంటుపడలేదని ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

గనులవద్ద ఇతమిత్థంగా పైగా బొగ్గు నిల్వ చేరడం అనేది ప్రతిబంధకంగా ఉందని అనుకున్నారు.

కేంద్రం మంజూరుచేసిన విదేశ మారకం నుండి, కంపెనీ అధికారులు విదేశాలలో తమ పర్యటనలకై కొంత సొమ్ము వాడుకున్నారన్న విషయాన్ని శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఖండించారు. శిక్షణ పొందడానికై కంపెనీకి చెందిన 12 మంది ఆఫీసరు విదేశాలకు వెళ్ళిన మాట వాస్తవమే కనీ, అయితే వారి పర్యటన ఖర్చులను కొలంబో ప్రణాళికవంటి సంస్థలు భరించాయని ముఖ్యమంత్రి వివరించారు.

శ్రీ జె వెంకటరావు, శ్రీ పి సత్యనారాయణ సంయుక్తంగా ప్రతిపాదించిన వాళ్ళకు జవాబు చెబుతూ, కొత్తగూడెం పట్టణంలో గృహాలను ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేటు వ్యక్తులకు కేటాయించడానికి కంపెనీ అధికారులకు అధికారం లేదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

కంపెనీ స్థాపించినది మొదలు ప్రభుత్వ అనుమతిపై 48 సంస్థలకు స్థలాలను కేటాయించారనీ, కాళ్ళాలకింగా ఇళ్ళు కట్టుకోవడానికి ప్రైవేటు వ్యక్తులకు పూర్వం అనుమతి ఇచ్చి

(మిగతా 8వ పేజీలో)

టర్కీతో శిఖరాగ్ర సమావేశానికి గ్రీస్ విముఖత

ఏథెన్స్ జూలై 4 (రాయిటర్)

సైప్రస్ సమస్యపై ప్రస్తుత పరిస్థితులలో గ్రీస్, టర్కీల అధినేతల సమావేశం జరపడం ప్రమాదకరమైనదని గ్రీస్ ప్రధాని జార్జి పపన్‌డ్రెయ్ గత రాత్రి పార్లమెంటులో అన్నారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తోటి, లక్సెంబర్గ్ రాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తోటి, డిగాల్‌తోటి జరిపిన చర్చలపై వివరిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

గ్రీస్, గ్రీస్ జాతీయుల ప్రధాన అభ్యర్థనలు తుడిచివేసినప్పుడు గ్రీస్ టర్కీదేశాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటుచేయవచ్చని ఆయన అన్నారు సమితిదేశాల అధినేతగా నియమితమైన జనరల్ కె. ఎస్ శివస్వామయ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో సమావేశమయినట్టు సైప్రస్ రిపబ్లిక్ నుండి ఎ. ఎఫ్. పి. విలేఖరి ప్రస్తావించారు

సైప్రస్ విదేశాంగ మంత్రి ప్రియాతోకూడా ఉథాంట్‌తో సమావేశమయారు

కమ్యూనిస్టువర్గాల మధ్య రాజీ చర్చలు విఫలం

న్యూఢిల్లీ జూలై 4 (యు ఎన్ ఐ)

కమ్యూనిస్టుపార్టీలోని ఉభయ వర్గాలమధ్య రాజీ అభ్యర్థిపతిపాదిక కుదురనందున చర్చలు విఫలమైనాయి.

ఇక కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా చీలిపోయినట్టేనని పరిశీలకులు వ్యాఖ్యానించారు

ఏ మాత్రం తిరుపున పడ్డవారు పులు జరిపిన శ్రీ జ్యోతిబాసు, శ్రీ పాల్ యస్ మిర్ జిత్, శ్రీ ప్రమోద్ దాస్ గుప్త కెవాలి సభలో పాల్గొనడానికి బయల్దేరి వెళ్ళుతున్నారు.

ఉభయ వర్గాలలో ఎవ్వరూ దిగి రాలేదు చర్చలు ప్రారంభం కాగానే శ్రీ చంద్రరాజేశ్వరరావుమాట్లాడుతూ జాతీయ కౌన్సిల్ తీర్మానానికి కట్టుబడి ఉండగలదని స్రవంతించినట్టు తెలుస్తున్నది వామపక్షం వారు ఆ తీర్మానాన్ని ఇది వరకే తోసివుచ్చారు.

కేంద్రపెక్షకేరియట్ నద్దు చేయాలని వామపక్షం వారు పోటీ కమిటీలను రద్దు చేయాలని మితవాదపక్షం వారు పట్టుబట్టారు సంబూద్రిపాద్ పెక్షకేరియట్‌ను పునరుద్ధరించాలని అతివాదులు కోరారు

జాంగే లేఖల పరిశీలనకు పక్షగ్రీవ ఉమ్మడి కమిటీని నియమించాలన్న వామపక్షీయుల అభ్యర్థనను కూడా మితవాదులు తోసివుచ్చారు 1960-61 సంవత్సరం సభ్యత్వాన్ని ప్రాతిపదికగా అంగీకరించడానికి కూడా మితవాదులు నిరాకరించారు.

కాంగ్రెస్‌కు ఉద్వాసన చెప్పడమే యస్. యస్. పి. లక్ష్యం

డాక్టర్ లోహియా ప్రకటన

అలహాబాద్, జూలై 4

తమ పార్టీ ఆశయం కాంగ్రెస్‌ను రూపుమాపటమేనని సంయుక్తసోషలిస్టు పార్టీ జాతీయకార్యదర్శి డాక్టరు రామ్ మనోహర్ లోహియా నేడు ఇక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించటంలోను లేక వారికి పడవేయడం కలిగించటంలోను మాత్రం ఈ పార్టీ సంతృప్తి పడటంలేదని కూడా ఆయన చెప్పారు.

"కాంగ్రెస్ ప్రభుత్వ స్థానంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచటమేగాని, కాంగ్రెసును సరి దిద్దటం సంయుక్త సోషలిస్టుపార్టి ఆశయం కాదని" డాక్టరు లోహియా పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ చెప్పారు "కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రూపుమాపే కృషి, దీని సఫలతవల్ల దేశంలో విప్లవాత్మకమైన మార్పులు రాగలవు"

సంయుక్త సోషలిస్టుపార్టి తనసిద్ధాంతములకు అనుగుణంగా కాంగ్రెసితో పోరాటం జరుపగలదని ఆయన చెప్పారు

"కాంగ్రెస్‌కంటే, కాంగ్రెసేతర ప్రతిపక్షానికి ఎక్కువ సీట్లు వచ్చిన సమయాన్ని నియోజకవర్గమైన పూర్ పూర్ నియోజకవర్గంనుండి మేముపోటీ చేస్తాము."

విజయవాడలో తిరిగి గృహదహనాలు

చంద్ర రాజేశ్వరరావు ఇంటితోసహా నాలుగు ఇళ్ళు దగ్ధం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ జూలై 4

సుమారు 15 రోజులు ఎట్టి సంఘటన లేకుండా ప్రశాంతంగా గడిచిపోయిన అనంతరం నేటి వేకువ ఝామున తిరిగి విజయవాడలో గృహదహనాలు సంభవించాయి.

పర్వతాలక్తినగర్ లో సంభవించిన ఈ సంఘటనలో కమ్యూనిస్టు మితవాదపక్షనాయకులు శ్రీ చంద్ర రాజేశ్వరరావు ఇంటితో సహా నాలుగు గృహాలు పూర్తిగా దగ్ధమయాయి.

ఈ గృహదహన కాండ వార్త చేరగానే అగ్నిమాపక దళం వారు హుటాహుటిన ఆంధ్రదేశానికి వెళ్ళిమంటలను అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటన వల్ల ఎంత నష్టం వాటిల్లినదీ ఇంకా అంచనా వేయలేదు ఈ సంఘటన కారణాలు ఇంకా తెలియలేదు.

నేటి ఉదయం 11 గంటలకు సత్యనారాయణపురంలో కూడా అగ్ని ప్రమాదం సంభవించింది

విచారణకై కేసులు సెషన్స్‌కు పంపివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జూలై 4

విజయవాడ గృహదహనాల కేసులలో నిందితులై నమ్మిన పోతరాజు సిదరంగు ఒజాన్, పేరం అత్తిమ్మ, ఉప్పులపాటి బంగారరాజు, పేరం నాగేశ్వరరావు, చలసాని వెంకటరత్నం, కొక్కిలిగడ్డ సుబ్బారావు, కొక్కిలిగడ్డ రాఘవమ్మ అబ్దుల్ రజాక్ అను విజయవాడ రెండవతరగతి కోర్టు అడిషనల్ మేజిస్ట్రేట్ శ్రీ కె. ఎల్. నరసయ్య సెషన్స్‌కు పంపించారు.

సాక్షుల జాబితాను సమోదు చెయ్యడానికి ప్రభుత్వ న్యాయవాదికి ఆయన రెండు రోజులు గడువును మంజూరు చేశారు.

చార్జిషీటు దాఖలు

గత నెల 12వతేదీన నిత్యన్న పేటలో సంభవించిన అగ్నిప్రమాదంలో కుంజం గౌరమ్మ ఎం. వి. దుర్గారావు, పసుక అప్పారావుపై నేరాన్ని ఆరోపిస్తూ, రెండవ తరగతి మాజిస్ట్రేట్ కోర్టులో నేడు చార్జిషీటును దాఖలు చేశారు.

పోలీసు గస్తీ చర్యలు

పట్టణంలో, ముఖ్యంగా రాత్రిళ్ళు పోలీసు గస్తీ చర్యలు మరింత అధికం చెయ్యబడుతాయని పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ వంబియార్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

శ్రీ వంబియార్ హైదరాబాదు నుండి నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

అగ్నిప్రమాదాలకు సంబంధించిన కేసులన్నిటిపైనా, పూర్తిగా దర్యాప్తు జరపటం జరుపుతుందని కూడా ఆయన చెప్పారు. అదనంగా పట్టణంలో ఉన్న ప్రత్యేక పోలీస్ సిబ్బంది అవసరమైనంత కాలం పట్టణంలో ఉండగలదని ఆయన అన్నారు.

రెండు చౌకీలపై పాక్ దళాల కాల్పులు

న్యూఢిల్లీ, జూలై 4 (పి.టి.ఐ)

టిఫ్వాల్‌కు రెండు మైళ్ళు వైరుధి దళంలో ఉన్న రెండు భారతీయ చౌకీలపైన పాకిస్తానీ దళాలు గురువారం వాడు అకారణంగా తేలికరకం మెషిన్ గన్‌లతో కాల్పులు జరిపినవి.

ఈ కాల్పులు జరుగుతున్న సమయంలో ఒక పాకిస్తానీ సైనిక శకటం, రెండు సివిలియన్ ట్రక్కులు మీరిపూర్ -సేహోరోడ్డు పైకివచ్చినవని, ఆ ట్రక్కులలో ఉన్న వారిలో ఇద్దరు పాక్ సైనికులు, ఒక పౌరుడు మరణించారని తెలుస్తున్నది.

పూంచ్, మెంధార్ ప్రాంతంలోని భారత చౌకీలపై పాకిస్తాన్ దళాలు జూలై ఒకటి, రెండు తేదీలలో కూడా కాల్పులు జరుపుతూనే ఉన్నారు. ఈ మర్మగలలో ఎక్కడా కూడా ఇండియా కు తుంటి కష్టాలు సంభవించలేదని అధికారికంగా తెలపబడినది

కాల్పుల విరమణను ఉల్లంఘించినట్టు ఐక్యరాజ్యసమితి పరిశీలకులు ఫిర్యాదులు చేయడం జరిగినది.

పంజాబ్ మంత్రివర్గ సభ్యుల పట్టిక

కామరాజ్‌కు సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 4 (పి.టి.ఐ)

పంజాబ్ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ తనమంత్రివర్గ సభ్యుల పట్టికను నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు సమర్పించారు. శ్రీ కామరాజ్ ఆ తరువాత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకున్నారు. పట్టికను గూర్చి శ్రీ కామరాజ్ శ్రీ రాంకిషన్‌తోను శ్రీ దర్బారాసింగ్‌తోను రహస్య సమాలోచనలు జరిపారు సభ్యుల పట్టికను నవే, సోమవారం వాడు గవర్నరు శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీంకు సమర్పించగలరని శ్రీ రాంకిషన్ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ప్రధాన మంత్రి సహాయనిధి నుండి విరాళం

న్యూఢిల్లీ జూలై 4 (పిటిఐ)

విజయవాడలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదాలలో నష్టపడిన వారి సహాయార్థం, ప్రధానమంత్రి సహాయ నిధినుండి రూ 5 వేల రూపాయలు మంజూరు చేశారు.

15వ వనమహోత్సవ కార్యక్రమం

15 వ వనమహోత్సవ కార్యక్రమం 5-7-1964 న సాయంత్రం 4 గంటలకు మీర్ అలం చెరువు వద్ద ఉన్న హైదరాబాద్ జూలాజికల్ పార్కులో జరుగుతుందని ఇందు మూలముగా ప్రజలకు తెలుపడమైనది ఈ ఉత్సవంలో పాల్గొనవలసి దిగి అందరూ ఆహ్వానితులు

2 ప్రజల సౌకర్యార్థం ఆ రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మింట్ వద్ద నుండి జూలాజికల్ పార్కుకు అర్ టి సి ప్రత్యేక బస్సులు ఏర్పాటైనవి

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

People's Tutorial College

(The Torch-Bearers in the field of Tutorial Education)
Gunfoundry Road, Hyderabad.
(Estd. — 1952)

Our College which has to its credit more than 13 years of standing and experience needs no introduction. Our results year after year bear ample testimony to the efficient and sincere work we are doing in the field of Tutorial Education. It is today the biggest, the most reputed, reliable and renowned Institution of Andhra Pradesh. Candidates intending to take any of the below mentioned courses for 1965 should enrol themselves atonce. Candidates from Districts and other States may take Postal Tuition or Affiliation. For prospectus please remit 50 nPs.

PRE-MATRIC COURSE

Candidates who have studied upto 6th or 7th class and still wish to complete their Matriculation are advised to join us on or before 10-7-64 for the Pre-matric Course at first. Their foundation will be improved upon in this class. They will be taught the fundamentals of the English language and stress will be laid on grammar, translation, composition, conversation, etc. On the successful completion of this course they will be promoted to Andhra or Aligarh Matric class next year.

ANDHRA MATRIC

The Matriculation Examination of the Andhra University is open to private candidates without any kind of restriction. Candidates should have studied up to 8th class or so. The entire course comprises 5 subjects only. Candidates who wish to save two to three precious years of their life and who in future wish to pass their P.U.C. with credit should get themselves enrolled for this course atonce. Media provided: English, Telugu, Urdu and Hindi. Separate classes for ladies with lady tutors from 2 to 5 P.M.

ALIGARH MATRIC AND P.U.C.

The High School and P.U.C. Examinations of the Aligarh Muslim University are open to only Women Candidates. Candidates should have studied up to 8th class or so for the High School Examination. The course comprises 6 simple subjects. Candidates intending to take their P.U.C. Examination in March, '65, should have passed their Matriculation in March 1964 or earlier. Classes for the P.U.C. (English Medium) are scheduled to commence from 10-7-64. Whereas those for the High School Examination (in English and Urdu Media) have already commenced. Classes for these courses are conducted during the ladies session from 2 to 5 P.M. with lady teachers and other special arrangements.

ALLAHABAD MATRIC

We understand that the "Allahabad Women's University" is permitting private Women Candidates to its "Vidya Vinodhini" Examination from all over India; that this Examination will be conducted at centres wherever 100 or more Candidates are available and that this is recognised as equivalent to Matriculation throughout the country. We have now to ascertain whether Candidates who pass in this examination will be eligible for: (1) admission to College courses & (2) recruitment to Government service. We have further to ascertain whether this University will be able to conduct its examination at Hyderabad, when both the Government of Andhra Pradesh (in the Department of Education) as well as Osmania University objected to Aligarh University's efforts to conduct its Matriculation Examination in April, 64 at Hyderabad on grounds of interference in their territorial jurisdiction. If there is no centre for this examination at Hyderabad (in the last moment) the entire charm that this course carries with it will be lost. In the interest of intending Candidates, therefore, we are making enquiries and if it is really going to be in the interest of the Girl Candidates, we would definitely take it up Candidates in the meantime may get their names registered for this course with us. Registration fees is Rs. 5/- only.

MADHYA PRADESH INTER
(Arts, Commerce and Science)

Candidates intending to take the Intermediate Examination of the Board of Secondary Education, Madhya Pradesh in March 1965 should have passed their Matriculation Examination in March 1963 or before. Compartmental or group passed candidates are also eligible. Those who have passed in III Division securing less than 35% of marks are also eligible, for this examination This is the only Board allowing private Candidates without any kind of restriction for the past so many years Classes have already commenced. Medium of instruction: English only. Timings: 6 to 9 P.M.

TRIBHUVAN UNIVERSITY EXAMS.

The B.A., B.Com., and M.A., M.Com., Degree Examinations of the Tribhuvan University Kathmandu, Nepal are recognised all over India. This University is permitting private Candidates from India without any kind of restriction. The Degrees awarded by this University are valid even for purposes of appointments, promotions and admissions to various Universities in India Candidates intending to take any of their Degree Examinations will please contact our Office for further particulars District students may, however, remit 50 nPs by M.O for prospectus.

OUR BOOK-STALL

We are running a Book-Stall from where prescribed books for the Matriculation and Intermediate courses can be had at their published prices any time between 9 A.M to 9 P.M or by V.P.P

G. V. V. Satyanarayana B.A., L.T.,
(DIRECTOR OF STUDIES)

Ali Mohd Alladin, M.A (Edin.),
(PRINCIPAL)

పంచాంగం

ఆదివారం
5-7-1964

శ్రీ క్రోధి సంవత్సర జ్యేష్ఠ బహుళ పంచమి రాత్రి 8-10 తరువాత సాయంత్రం 5-43 వరకు వర్జ్యం ఉదయం 5-39 వరకు. పునర్వజ్యం తెల్లవారు జాము 5-00 నుండి 6-08 వరకు.

ఆంధ్రభూమి

ఆదివారం, 5 జూలై 1964

ప్రజాస్వామ్య విలువలు, సాంఘిక న్యాయం

భావనకూ సిద్ధికీ మధ్య దట్టమైన నీడపడి మనల్ని ఆశక్తుల్ని చేస్తుందని ప్రపంచ విఖ్యాత ఆంగ్లకవి టి. ఎస్. ఇలియట్ అంటాడు. ఉన్నతమైన మానవధ్యేయాల గురించి అతడు ప్రవచించినా. సమకాలీన భారతదేశ చరిత్రలో మన ప్రయత్నాల కన్నింటికీ అది వర్తిస్తుందని పిస్తుంది. చిన్న విషయం నుండి పెద్ద విషయం వరకూ ఎక్కడ చూసినా పాలకవర్గ ప్రయత్నాలు. సమస్యల పరిష్కార కృషి. విఫలమవుతున్నాయి. కారణంఏమిటో తెలియడం లేదు. విహంగ దృష్టితో దూరం నుండి చూస్తే అభివృద్ధి జరుగుతున్నటే కనిపిస్తుంది దగ్గరగా చూస్తే ఏ ఒక్క సమస్యా పరిష్కారం కావడం లేదు సరికదా, మరింత చిక్కులు పడుతున్నది.

మొన్ననే శ్రీమతి ఇందిరా గాంధీ సమాచార, రేడియో శాఖల సిబ్బందీని సమావేశ పరచి ఒక సందేశం అందించారు. దేశప్రజలు ప్రస్తుతానికన్న సంపన్న మూ సమగ్రమూ అయిన జీవితాలను గడపడానికితోడ్పడే విధంగా సమాచార, రేడియో శాఖలు ప్రచారం చేయాలన్నారు. ప్రజలకు అటువంటి జీవితాన్ని అందచెయ్యాలనే ఆమె మనసారా అభిలషిస్తున్నారు. పండిత నెహ్రూ ఆ ఆదర్శం కోసమే జీవితాంతం కృషి చేసి, ఆ కృషిలోనే కన్నుమూసారు.

ఉత్తుంగ శిఖరాల నుండి దిగివచ్చి. వాస్తవిక జీవితాన్ని పరిశీలిస్తే మనకగుపించే దృశ్యాలేమిటి? మన రాష్ట్ర పరిస్థితినే తీసుకుందాము. అదృష్టవంతులైన ధన సంపన్నులనూ. అధికార సంపన్నులనూమినహాయిస్తే. సంఘంలో తొంభై తొమ్మిది శాతం ఆపన్నుల స్థితి ఎలా ఉంది? ఉదయం నిద్ర లేచినది మొదలు రాత్రి మేను వాల్చే వరకూ అన్నీ సమస్యలే.

మొదటి సమస్య ఆహారం. తిండి వస్తువుల ధరలు సామాన్య, మధ్య తరగతి జనుల వెన్ను విరిచేస్తున్నాయి. పైగా సరుకునకు కరువు. ఆంధ్ర రాష్ట్రం ధాన్యాగారమని పేరు. మార్కెటులోకి మాత్రం సరుకు రాదు. ఎందువల్లనో, యీ దుస్థితికి ఎవరు బాధ్యులో తెలియదు. సర్వాధికారాలు కలిగిన మంత్రివర్గం ఉంది ప్రభుత్వం ఉంది. అపారమైన సిబ్బందీ ఉంది—ఐనా ఎవరూ ఏమీ చెయ్యలేకండా ఉన్నారు. పండిత నెహ్రూ ఒకప్పుడు విసుగుచెందినట్లు సమావేశం నుండి సమావేశానికి మంత్రులూ అధికారులూ ప్రయాణిస్తూండడం తప్ప సాధించినదేమీ కనబడదు మార్కెటులోకి రాకండా దాక్కున్న ధాన్యాన్ని వెలికి రప్పించడానికి చర్య తీసుకుంటామని శ్రీ బలరామరెడ్డి గారు అంటారు. ఎప్పుడు? ఏ విధంగా? నెలలు గడిచిపోతున్నాయి. సాపాటు అనేది ప్రతిమనిషినీ రోజుకు రెండుసార్లు ఎదుర్కొనే సమస్య.

తిండి సమస్య అలా ఉంది నివసించడానికి యిళ్ల కొరత అలాగే ఉంది బట్టల ధరలు పెరుగుతున్నాయి. పోనీ యిన్ని బాధలనూ అణచుకొని సామాన్యకుటుంబీకుడు కనీసం తన పిల్లల భవిష్యత్తు గురించి ఆశ పెట్టుకుని జీవించగలడనుకుంటే. అక్కడా సమస్యలుఎదురవుతున్నాయి. మొదటి సమస్య విద్య ఒకటో క్లాసు విద్యార్థికికూడా సీటు దొరకాలంటే సవాలక్ష సిఫార్సులుండాలి స్థూళ్ళు తెరచిన తర్వాత తలిదండ్రులు పడుతున్న అగచాట్లు యిన్నీఅన్నీ కావు. బాలికలకు ఉచిత విద్య అంటూ ప్రభుత్వం ఘనంగా ప్రకటించింది కాని ప్రయివేటు స్కూళ్లన్నీ ఫీజులవసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం నడిపించే స్కూళ్లు తక్కువ. వేలాది బాలికల గతి ఏం కాను? స్త్రీ విద్యకు ఎంతో ప్రాముఖ్యమిచ్చి ప్రత్యేక సహాయంచేస్తున్నటు ప్రభుత్వం ప్రకటిస్తుంది. యథార్థంచూడబోతే.పరిస్థితి యిదివరకటికంటె అధ్వాన్నమైంది.

ఏ జీవితరంగం చూసినా అలాగే ఉంది. ప్రభుత్వ సిబ్బందీలో లంచగొండితనం, పాలకవర్గంలో అక్రమ ధనార్జనా, అధికమవుతున్నాయి గాని తగ్గడం లేదు. దేశ సంపద పెరుగుతున్నదినిజమే; కొంత అభ్యుదయం వస్తున్నదనేదీ నిజమే. కాని ప్రగతికి గీటురాయి ప్రజల సుఖజీవనం అనుకుంటే, యివాళ సంఘంలో సుఖజీవనం గడుపుతున్న వర్గాలు ఏవి? పాలకవర్గం, ప్రభుత్వ అధికారవర్గం, ధనిక వాణిజ్యవర్గం. ఈ వర్గాలను ఆశ్రయించుకున్న దళారీ వర్గం. వీళ్లను మినహాయిస్తే అశేష ప్రజానీకం భారంగా జీవితాన్ని యీడుస్తున్నది.

పాలకవర్గం అతి సున్నితమైన మనస్తత్వాన్ని అలవరచుకుంది. స్నేహపూర్వకంగా చేసిన విమర్శను కూడా భరించలేదు. విమర్శించిన వారిపై పగ బడుతుంది. ప్రజాస్వామ్యం అనే కోటు ధరించినా, ఆ కోటు వెనుక ఉన్న చర్మకవచం మట్టుకు ప్యూడలిజాన్ని అంటిపెట్టుకుంది. అందువల్లనే నేడు సాంఘిక విలువలు తారుమారైనాయి. రాజకీయాలు కలుషితమైనాయి. బక్కవాడికి రక్షణ లేదు. మొన్న జరిగిన పంచాయితీ ఎన్నికలలో గెలిచినది ధన బలమా లేక ప్రజాస్వామ్య విలువలా? నిజమేమిటో పాలకవర్గానికి తెలుసు.

సామాన్యుడి వ్యక్తిత్వం వికసించాలి; సోషలిస్టు ప్రజాస్వామ్య వ్యవస్థలో అతడు పురోగమించాలి. దేశ పునర్నిర్మాణ కృషిలో ఉత్సాహంగా పాల్గొనాలి.— ఇవన్నీ ప్రశస్తమైన నినాదాలు. కాని ఎలాగు పాల్గొనడం? కాని సలుగా ముడుచుకుపోయినమనుషులకు గాంధీజీ భయం పోగొట్టి నిటారుగా నిలబెట్టాడు. స్వాతంత్ర్యం వచ్చిన పదిహేడేళ్ల తరవాత నేటి సామాన్యుడు అన్నింటికీ క్షణక్షణమూ భయపడుతున్నాడు. బ్రిటిష్ రోజులకంటె కూడా ఎక్కువగా భయపడుతున్నాడు. తెల్లారి లేస్తే జీవిత పోరాటమే అవసరాలు తీరక అలమటించే సామాన్యుడుపాలకవర్గమంటే భయపడక ఏం చేస్తాడు? అటువంటి జాతి ఏమి సాధిస్తుంది? ఎలా వికసిస్తుంది? తనకూ ప్రాథమిక హక్కులు ఉన్నాయని సామాన్యుడు గొణిగినా ప్రమాదమే.ఏస్థాయి కాస్థాయిలో అతడిని మొట్టికాయ మొట్టి ఊరుకోబెట్టే కొత్తరకం పెత్తందారుల వర్గం ఏర్పడింది. ఈ దుస్థితి గురించే శ్రీప్రకాశ వంటి అగ్రశ్రేణి కాంగ్రెస్ నాయకులు ఎంతో ఆత్మవేదనతో వ్యాసాలు రాస్తున్నారు. విని పించుకునే వారెవరు?

అందుకనే పాలకవర్గం ఏ సమస్యనూ పరిష్కరించలేకపోతున్నది. పార్టీలో అధికార వ్యామోహితులను సంస్కరించడం అగ్రనాయకులకుకూడా అసాధ్యమైంది. అవినీతిని అరికట్టడానికి శ్రీ గుల్జారీలాల్ నందా ఎంత చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే మాత్రం ఏం ప్రయోజనం? ఎందరినని సంస్కరిస్తారు? పార్టీలో క్రమశిక్షణ పోయింది; నైతిక విలువలు సన్నగిల్లాయి. అశేష ప్రజానీకం పడుతున్న బాధలు చూసునా. అంతరాత్మలు కొడిగట్టి పోయాయి:ప్రజాస్వామ్యం అసలే లేదు.అందువల్ల సంఘంలో నైతిక విలువలు లేవు. పెత్తందారులకు సాంఘిక చైతన్యం అసలే లేదు.

దిగజారుడు స్థితి యిలాగే ఎక్కువైతే, ఎన్ని పంచవర్ష ప్రణాళికలైనాయీ దేశాన్ని ఉద్ధరించలేవు. తారుమారైన విలువలను సరిదిద్ది సాంఘిక న్యాయాన్ని నెలకొల్పే గట్టి సంకల్పం, ధైర్యమైన కార్యాచరణ పాలకవర్గానికి వస్తే తప్ప దేశం ముందుకు సాగలేదు. ఇప్పటికే కాలాతీతమైంది. పాలకవర్గం యికనైనా మారకపోతే ముమ్మందు తీవ్రపరిణామాలు అనివార్యమవుతాయి.

ఇటలీలో ప్రస్తుత ప్రధాని తిరిగి ప్రభుత్వం ఏర్పాటుచేసే సూచన

రోమ్, జూలై 4 (రాయిటర్)

ఇటలీలో నూతనప్రభుత్వం స్థాపించవలసినదిగా వదవీ విరమణ చేయనున్న ప్రధాని, క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టి నాయకుడైన సిసార్ మోరోను ప్రెసిడెంట్ అంటోనియో సెనీ నిన్న ఆహ్వానించారు.

పంచప్రతిపాదనలు జరిపేలోగా, ఈ ఆహ్వానాన్ని అంగీకరించేదీ లేనిది సిసార్ మోరో తెలియచేయలేదు. అయితే, వదవీ విరమణచేయనున్న ప్రభుత్వంలో రామపక్షాలలో మధ్యేమార్గవాదులైన క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీ, సోషలిస్టులు, సోషల్ డెమొక్రాట్లు, రిపబ్లికన్లతో కలసిన మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి కాను యత్నించగలనని సిసార్ మోరో ప్రకటించారు.

రోమన్ కాథలిక్ ప్రైవేట్ పాఠశాలలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉద్దేశించిన ప్రతిపాదనపై వోటింగులో మిశ్రమ ప్రభుత్వంలోని ఇతర పార్టీలు కాట్లక్షం వహించిన కారణంగానిసార్ మోరో ప్రభుత్వంగత వారం రాజీనామా సమర్పించిన విషయం పాఠకులకు విదితమే.

ఇజ్రాయిల్ రైతులపై సిరియన్ దళాల కాల్పులు

టెల్ అవీవ్, జూలై 4 (ఎ.ఎఫ్.పి)

సిరియన్ సైనిక స్థావరాలు, సరిహద్దుకు అవతల ఇజ్రాయిల్ భూభాగంలో వ్యవసాయపు పనులు చేసుకొంటున్న రైతులపై నిన్నమధ్యాహ్నం కాల్పులు జరిపారు. ఇదే ప్రదేశంలో మొన్నటి రోజున కూడా అరుగంటల సేపు కాల్పులు జరిగాయి. ఈ సంఘటనపై ఇజ్రాయిల్ సమితి కమిషన్‌కు ఫిర్యాదు చేసింది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

స్వర్ణకారులకు పునరావాసం, స్కూలర్ షిప్పులు, నగరాల వర్గీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 4

హైదరాబాద్‌ను "బి" తరగతి నగరంగా నిర్ణయించేముందు రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం సంప్రతించ దనిమునిసిపల్ పాలనమంత్రి శ్రీ అలపాటి వెంకటరామయ్య నేడు అసెంబ్లీలో తెలిపారు.

శ్రీ ఎ. పర్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

పారిశ్రామిక వివాదాలపై విచారణ ఏర్పాటుకుగాను జాతీయ పారిశ్రామిక ట్రిబ్యునల్ (బ్యాంక్ వివాదాలు) 1962లో ఇచ్చిన అవార్డు ప్రకారం ప్రాంతాల వర్గీకరణ జరిగినదనీ,అయితే "ఎ" లేక "బి" తరగతులుగా నిర్ణయించలేదనీ మంత్రిఅన్నారుస్థూలంగా ఈ తీర్పు విధివాలను ట్రిబ్యునల్ అనుసరించింది.

మొదటితరగతి ప్రాంతం: 12 లక్షలకు పైగా జనాభాగల నగరాలు రెండవతరగతిప్రాంతం:- 12 లక్షలకు లోపు లక్షకుపైగా జనాభాగల నగరాలు; మూడవతరగతి ప్రాంతం:- లక్ష లోపుగా జనాభాగల నగరాలు.

షెడ్యూల్ తరగతుల వారికి స్కాలర్ షిప్పులు

షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తరగతులు, తదితర వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు 1961-62 లో 54 07,888 రూపాయల మేరకు రాష్ట్రప్రభుత్వ స్కాలర్ షిప్పులు కేంద్ర మంజూరు చేయడం జరిగినదని శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రశ్నకు సమాధానమిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి తెలిపారు. 27,70,150 రూపాయలమేరకు కేంద్రం మంజూరు చేసింది.

కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్పులు హాస్టల్స్‌లో ఉండే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులు, కళాశాల విద్యార్థులకు ఇచ్చే రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులను సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ మంజూరు చేసారని ఆమె అన్నారు.

షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తరగతులు, తదితర వెనుకబడిన తరగతుల విద్యార్థులకు హైస్కూళ్లలో ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలంటే వారి తల్లిదండ్రులకు వచ్చే ఆదాయం సంవత్సరానికి 1200రూపాయలులాలేక్కలో ఉచితవిద్యాసౌకర్యం కల్పించడానికైతే సంవత్సరానికి 1500 రూపాయల ఆదాయాన్ని మించి ఉండరాదని నిర్ణయించినట్టు మరో ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు.

అత్యవసర పరిస్థితి కారణంగా ప్రదాశిక పథకాలనుతగ్గించవలసివచ్చినదనీ సాంఘిక సంక్షేమ పాఠశాలలోని బాల బాలికలకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని వదులుకోవలసి వచ్చినదనీ శ్రీ కొండయ్య ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి తెలిపారు. కుటుంబమేయింటలేకుండా పేద బాలబాలికలు యావత్మందికీ మధ్యాహ్న భోజన వసతి కార్యక్రమాన్ని 1962-63 నుండి కేంద్ర సంస్థ సహాయంతో రాష్ట్రమంతటకూ విస్తరిస్తున్నారు.

స్వర్ణకారులకు పునరావాసం

విశాఖ పట్టణానికి చెందిన నవనవ్రి శామయ్య అనే స్వర్ణకారుడు చికిత్స పొందడంలో అశ్రద్ధ వల్ల మరణించారని ఆర్థికమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి తెలిపారు.

బంగారం కంట్రోల్ ఉత్తర్వుల అమలులు వరసగా అనంతరం 1964జనవరి 21వ తేదీనశామయ్య అనేవ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడా అని శ్రీయుతులువిచ్చయ్య,వేమయ్య ప్రశ్నించారు.

శామయ్యవయస్సు సుమారు 60సంవత్సరాలు ఉంటుందనీ, ఎన్నో ఏళ్ళుగా లివర్ వ్యాధివల్ల ఆయన బాధపడుతున్నారనీ, ఎలమంచిలిలో జనవరి 18వ తేదీన మరణించారనీ మంత్రి తెలిపారు.

స్వర్ణకారులకు పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం గైకొన్న చర్యలను వివరిస్తూ ఒక ప్రకటనను ఈ సందర్భంలో మంత్రి సమర్పించారు.

నిరుద్యోగులైన స్వర్ణకారులకు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజీల ద్వారా ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో ఉపాధి కల్పించడానికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగినదని మిగతావిషయాలతో యీ ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. సుమారు 4 వేల మంది స్వర్ణకారులను వారికి తగిన ఉద్యోగాలలోఈవరకే నియమించారు.

వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు నియామకాలలో వయస్సు పరిమితులు సడలిస్తూ కల్పించినసౌకర్యం స్వర్ణకారులకు కూడా వర్తిస్తుంది.

12వ తరగతివరకూ ట్యూషన్ ఫీజు చెల్లించనవసరం లేకుండా స్వర్ణకారుల పిల్లలకు మినహాయింపు సౌకర్యం కల్పించారు. అన్ని విద్యా సంస్థలలోను ఈ సౌకర్యంవర్తిస్తుంది. స్వర్ణకారులపిల్లలు పాఠ్యగ్రంథాలను కూడా ఉచితంగా అభిసేసుకోవచ్చు.

పారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటుకు వివిధజిల్లాలకు 200 రూపాయలనుండి 10 వేల రూపాయల వరకూ పరిశ్రమలశాఖ కేటాయించింది కొన్ని జిల్లాలలో ఈ మొత్తాన్ని స్వర్ణకారుల పునరావాసానికి వినియోగించారు

స్వర్ణకారుల పునరావాసానికై నగరంలో పరిశ్రమలను నేలకొల్పడానికి పరిశ్రమలశాఖ రెండున్నర లక్షల రూపాయలు కేటాయించింది

శ్రీ శాస్త్రి ఆరోగ్యం సంతృప్తికరం

న్యూఢిల్లీ, జూలై 4 (పి.టి.ఐ.)

ప్రధానమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి శరీర ఉష్ణోగ్రత నేడు కూడా "నార్మల్"గా ఉంది ఆయన కోలుకొంటూ ఉండడం డాక్టర్లకు పూర్తి సంతృప్తిని కలిగించింది. ప్రధాన మంత్రి ప్రభుత్వ పనులు చూచుకొంటున్నారు. తమను చూడవచ్చిన వారితో మాట్లాడుతున్నారు

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్, కేంద్రమంత్రులు శ్రీయుతులు సి. సుబ్రహ్మణ్యం, స్వరణ్ సింగ్, హుమాయూన్ కబీర్, కె. రఘురామయ్య, ఇంకా శ్రీయుతులు మొరార్జీ దేశాయి, కృష్ణమీనన్, ప్రతాప్ సింగ్ కైరాన్ ప్రధానమంత్రిని వేర్వేరుగా కలుసుకున్నారు

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీపట్టం కాను పిళ్లేకూడా ఆయనను కలుసుకున్నారు.

శ్రీ బి. యల్. సంజీవకూడా ఆయనను కలుసుకొని మాట్లాడారు. శ్రీటి. టి. కృష్ణమాచారి, శ్రీమతి ఇందిరా గాంధీ, వివేకానంద శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. జే. దేశాయ్‌తో సహా వెళ్లి శ్రీశాస్త్రిలో చర్చలుజరిపారు.

కృష్ణనీటిని పశ్చిమ తీరానికి మళ్ళించితీరుతారట

బొంబాయి, జూలై 3 (యు.ఎన్.ఐ)

కృష్ణ నీటిని పశ్చిమ తీరానికిమళ్ళించే పథకాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం కొనసాగించి తీరుతుందని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ నేడు అన్నారు. ఆ ప్రతిపాదన మైసూర్ వ్యతిరేకిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పచేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తు శ్రీచవాన్ అలాఅన్నారు.

ఎం. జె. దేశాయ్ లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూలై 3 (యు.ఎన్.ఐ)

లండన్‌లో యీ నెల 8వ తేదీన ప్రారంభం కాబోయే కామన్వెల్త్ ప్రధానుల సమావేశంపై విదేశీ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, అర్థశాఖమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారితో సహా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటిరాత్రి సంప్రతింపులు జరిపారు

కామన్వెల్త్ ప్రధానులసమావేశంలో చర్చకు వచ్చే అవకాశగల అనేక అంశాలపై ఆయన వారితో అభిప్రాయాలు యిచ్చారు.

శ్రీ జవహర్ లాల్ నెహ్రూతో పాటు అనేక కామన్వెల్త్ ప్రధానుల సమావేశాలకు హాజరైన శ్రీ యం. జె. దేశాయ్ శ్రీ కృష్ణమాచారి, శ్రీమతి ఇందిరా గాంధీలకు ప్రధాన రాజకీయ సలహాదారుగా వ్యవహరిస్తారు

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రధాన పైవేటు కార్యదర్శి శ్రీ కె. రాంశ్రీ ఎం. జె. దేశాయ్, నేటి అర్ధరాత్రి లండన్‌కు బయలుదేరి వెడతారు

సైనిక, నౌకా దళాలకు రిక్రూట్మెంటు

హైదరాబాద్, జూలై 3

చిత్తూరు, నెల్లూరు జిల్లాలో జూలై 26వ తేదీన సైనిక నౌకాదళాలకు రిక్రూట్ మెంటు జరుగుతుంది.

రిక్రూట్మెంటు:-సైన్యంలో చేరదలచిన అతరాస్యులవయస్సు 17-25 సంవత్సరాల మధ్య ఉండాలి ప్రత్యేక పంటలు, మెస్ పంటలు ఉడ్సువని బాలికవనులకు 35 సంవత్సరాల వయస్సుగల వారిని కూడా తీసుకుంటారు. ఏవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులై 14-15 సంవత్సరాల మధ్య వయస్సులైన మాజీ సైనికుల కొడుకులను భారత నౌకాదళంలో "బోయ్"లుగా చేర్చుకుంటారు. నౌకాదళంలో బోయ్ ఎంట్రీకొరకు 15 1/2 16 1/2 సంవత్సరాలమధ్య ఉండాలి వారు 4వ ఫారం పరీక్షలో ఉత్తీర్ణులై కూడా ఉండాలి.

శారీరక యోగ్యతలు:- రెగ్యులర్ సైన్యంలో కంబాటెంట్లుగా చేర్చుకోబడడానికి ఎత్తు 5 అడుగుల 4 అంగుళాలు. బరువు 115 పౌనులు, ఛాతీ చుట్టుకొలత 31-33 అంగుళాలు ఉండాలి. నాన్ కంబాటంట్లు (ప్రత్యేక పంటలు, ఉడ్సువు, కాలికి పనులు) గా చేర్చుకోబడడానికి ఎత్తు 5అడుగుల ఒక అంగుళం, బరువు 105 పౌనులు, ఛాతీ చుట్టుకొలత 30-32 అంగుళాలు ఉండాలి నేవీ బోయ్‌లుగా రిక్రూట్మెంటు నిమిత్తం ఎత్తు 5 అడుగులు. బరువు 95 పౌనులు. ఛాతీ కొలత 28-30 అంగుళాలు ఉండాలి. ఇతరత్రా అన్ని విధాలా అర్హులైన అభ్యర్థులకు శారీరక ఎత్తులవిషయంలో ప్రమాణాలను సడలిస్తారు.

ప్రాగాటూల్స్ యాజమాన్యం బదిలీపైఅసెంబ్లీలో ప్రశ్నలవర్షం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 4

నగరంలోని ప్రాగాటూల్స్ కార్పొరేషన్ యాజమాన్యాన్ని వాణిజ్య పరిశ్రమల శాఖనుండి రక్షణ మంత్రిత్వ శాఖకు బదిలీ చేయాలని కేంద్రం నిర్ణయించడంపై అసెంబ్లీలో పలువురు సభ్యులు నేడు ప్రశ్నల వర్షం కురిపించారు.

ఈ విషయంపై శ్రీ టి. హనిరెడ్డి అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ సంస్థలో అత్యధిక వాటాలు కేంద్రానికి ఉన్నాయనీ, అందువల్ల యాజమాన్యాన్ని ఒక శాఖనుండి మరొక శాఖకు మార్చే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అన్నారు.

విస్తరణ పథకాన్ని ఇటీవల ఈ సంస్థ అమలుపరచినదనీ, కొన్ని రక్షణ పరికరాల ఉత్పత్తి కార్యక్రమాన్ని కూడా చేపట్టినదనీ ఆయన తెలిపారు. రక్షణ శాఖ నిర్వహణలోకనక ఉంటే ఈ పథకాన్ని మరింత బాగా అమలుపరచే అవకాశం ఉంటుందని కేంద్రం భావించి ఉండవచ్చని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని అంత తేలికగా తోసి పారవేయరాదనీ, ఈసంస్థలో రాష్ట్రప్రభుత్వానికి 84 శాతంవాటాలు ఉన్నాయనీ,అందువల బదిలీకికలకారణ లేమిటో తెలుసుకునే హక్కు ముఖ్యమైన వాటాదారుగా రాష్ట్రప్రభుత్వానికి ఉన్నదని శ్రీ టి. హనిరెడ్డి అన్నారు.

ఈ విధంగా బదిలీచేయడం తీవ్రమైన విషయమని పేర్కొంటూ, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ అజమాయిషీలో ఉంటే పార్లమెంటు, శాసనసభలకు కూడా ఆ సంస్థపై కొంతవరకూఅదుపు ఉంటుందనీ, ఆ సంస్థ వ్యవహారాలను గురించి ఈ సభలు చర్చ జరపగలవనీ ఆయన అన్నారు. ఈ సంస్థ యాజమాన్యాన్ని రక్షణమంత్రిత్వ శాఖకు అప్పగిస్తే చర్చ జరపడం కష్టమవుతుందని శ్రీ హనిరెడ్డి అన్నారు.

ప్రజాశ్రేయస్సుకు భంగకరం కాని పథంలో ఈసంస్థ విషయాలనుఇప్పుడు కూడా పార్లమెంటులో ప్రస్తావించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు.

కొత్త వస్తువుల ఉత్పత్తి కార్యక్రమాన్ని ప్రాగాటూల్స్ చేపట్టడానికి అనుమతిలభించినదనీ, ముడి పదార్థాలు రాగానే ఉత్పత్తి ప్రారంభమవుతుందనీ మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తు ఆయన తెలిపారు.

1961-62లో 61 లక్షల 66వేల రూపాయల విలువగల పరికరాలు ఈ సంస్థలో ఉత్పత్తిఅయినట్టు 1962-63లో 78 లక్షల 22 వేల రూపాయల విలువ మేరకుఉత్పత్తి పెరిగినదనీ 1961-62లో 4 లక్షల 84 వేల రూపాయలు నష్టం వాటిల్లగా 1962-63లో 32 వేల రూపాయల లాభం చేకూరినట్టు ప్రాగాటూల్స్ కార్యకలాపాల సమీక్షలో వ్యక్తమైనది.

నెహ్రూకు గూడూరు తాలూకా ఉపాధ్యాయ సంఘం శ్రద్ధాంజలి

(ఆంధ్రభూమి విలేఖరి)
గూడూరు, జూలై 3

ప్రధాని నెహ్రూకు గూడూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘం గత సోమవారంనాడు ఇక్కడ జరిపిన సమావేశంలో జోహార్లు అర్పించారు.

సమావేశానికి శ్రీ జి.వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

వివిధ మత గ్రంథాలనుండి కొన్ని భాగాలను సమావేశంలో పఠించారు.

శ్రీ నెహ్రూ జీవిత విశేషాలకు సంబంధించిన చిత్రప్రదర్శనం కూడా ఏర్పాటు చేశారు.

శ్రీయుతులు జి. కాంతయ్య, పి. ప్రభాకర్, సి.ఆర్. నారాయణన్, శ్రీమతి సుందరమ్మ ఎడ్వినా సమావేశంలో మాట్లాడారు.

శ్రీ జి. సువార్తదాస్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

కార్లోవీకి "షెహర్ ఔర్ సప్నా"

న్యూఢిల్లీ, జూలై 3

కార్లోవీకి చేపు ప్రారంభం కానున్న 14వ అంతర్జాతీయచలన చిత్రోత్సవాలకు ఇండియా తరపునకథాచిత్రంగాఈ యేడు రాష్ట్రపతిఅవార్డుపొందిన "షెహర్ ఔర్ సప్నా" చిత్రాన్ని పంపారు.

కుష్ఠువ్యాధి నిర్మూలనకు సమగ్ర కార్యక్రమం

రాష్ట్ర ఆరోగ్యమంత్రి వివరణ

రాజమండ్రి, జూలై 4

ఎక్కువ వ్యయ సాధ్యమైన ఆధునిక మూలికలు, శస్త్రచికిత్సా సౌకర్యములతో పాటు కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 1955 నుండి జాతీయ కుష్ఠు నిరోధక కార్యక్రమాలను మొదటి, రెండు మూడవ పంచవర్ష ప్రణాళికల కాలంలో అమలు పరచటంవల్ల. దేశంలో మొత్తంమీద వ్యాధిపీడిత ప్రాంతాల నుండి కుష్ఠు వ్యాధి నిరోధించి క్రమేపి నిర్మూలించటానికి అవకాశాలు ఏర్పడినాయని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మంత్రి ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ ఇక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర కుష్ఠువ్యాధి కార్యక్రమాల ప్రథమ సమావేశానికి నిన్నటి రోజున అధ్యక్షత వహించిన ఆరోగ్య శాఖమంత్రి అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆంధ్రప్రదేశ్ లో కుష్ఠు రోగపు కేసుల సంఖ్యను నిర్ణయించి అట్టిరోగులందరికీ అర్హమైన చికిత్స చేయించటానికి రు 4.61 కోట్లు కావలసి యుంటుందని అన్నారు.

రాష్ట్రంలో శిక్షణా కేంద్రంఏర్పాటు చేయటానికి రు 12.14 లక్షలు కేటాయించబడినట్లు భారత ప్రభుత్వపు ముసాయిదా ప్రణాళికలో సూచించబడిందని మంత్రి చెప్పారు.

కుష్ఠు వ్యాధికి సంబంధించినంతవరకు ఆంధ్రప్రదేశ్ లో ఈ వ్యాధి తీవ్రంగా ఉన్నప్పటికి ధనాభావంవల్ల కుష్ఠువ్యాధి నిరోధక కార్యక్రమానికి బడ్జెటులో ఎక్కువ మొత్తాన్ని కేటాయించటానికి వీలుకలగలేదని కూడా మంత్రి చెప్పారు.

కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

గౌతమి జీవకారుణ్య సంఘం, శ్రీ వీరవెంకట నిత్యనారాయణ స్వామి దేవస్థానం సంయుక్త యాజమాన్యం క్రింద ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు, గౌతమి జీవ కారుణ్య సంఘం అధ్యక్షుడు డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావు అతిథులకు స్వాగతం చెబుతూ డాక్టరు సుశీలా నయ్యరుకు కుష్ఠువ్యాధి నిరోధక సమస్యతో గల పరిచయం ఆమెకు గాంధీజీతో గల పరిచయంకంటె ప్రాచీన మైనదని అన్నారు "ఈ గొప్ప కర్తవ్యం ఈమె స్థానిక కార్యదర్శి. దేశంలో కుష్ఠువ్యాధి నిరోధక జాతీయ కార్యక్రమాలకు ఈ సంస్థ పాదు వేసు." అన్నారు.

ఈ సందర్భంలో సర్వోదయ వాయకుడు శ్రీ ప్రభాకర్ కూడా ఉపన్యసించారు.

రక్షణ శాఖ కేంద్ర ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు, కుష్ఠు వ్యాధికి సంబంధించిన ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామ ప్రసాద్, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రకటించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, కేంద్ర గవర్నరు శ్

ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

అదివారం 5-7-1964

స్కెచ్

గదుల గండపరగోళం

నేను పది మీద రెండుసంవత్సరాల విద్యాభ్యాసం పూర్తిచేసుకొని తర్వాత ఒక సంవత్సరం నిరుద్యోగ జీవితాన్ని విరాళగా గడిపి, ప్రభుత్వం నుండి వచ్చిన అపాయింటు మెంట్ ఆర్డరును చేత పట్టుకొని, (క్రిందితరగతి గుమాస్తాగిరి) ఉద్యోగం వెలగబెడదామని, స్వస్థలం గుంటూరునుండి హైద్రాబాదుకు ప్రయాణమయ్యాను తపతా ఎక్స్‌ప్రెస్‌లో.

అప్పటివరకు హైదరాబాదు పట్టణం గూర్చి వినటమేగాని చూడలేదు కాస్మోపాలిటన్ కల్చరుకు, నవాబులవాటి భవనాలకు, తీర్చిదిద్దిన వీధులకు యిలా ఎన్నో జా మస్తిష్కంలో మెదిలాయి. వెనుకెంటనే రిజాలాళ్లుగుర్తుకొచ్చారు. రైలుస్టేషన్నుండి మలక్‌పేటకు మా మామగారుటున్నయ్యగారి యింటికి (మేనత్త కొడుకు భార్యకుఉన్న అర్థరూపాయకు మించి రిజావాలికి యివ్వవద్దని వచ్చేటప్పుడు మా అనకు అన్నయ్యచెప్పాడు ఈ మూడు చక్రాల రథసారథులతో జాగ్రత్తగా మసలమని కూడా హెచ్చరించాడు (ఇంటికి చేరేవరకు).

ఇంగరుపూతలు పూసుకొన్న భాగ్యనగరం (అప్పటికి నా మనస్సులో వున్న అభిప్రాయం) లోని జాంబల్లి స్టేషన్లో జండి ఆగింది. మనం పెట్టె, బెడ్డింగు తీసుకొని దిగాం, ఆటవాళ్ళని పర్సేచేస్తూ, కుక రూపు చూడగానే ఇట్టే పట్టేశారు కొత్త ముఖమని రిజావాళ్ళు పరిపాళ్ళ మీతిలో ఆంధ్ర ఉర్దూభాషలను కష్టమైక్యంచేస్తూ రెండు రూపాయలు యివ్వమన్నారు. పసేమిరా తక్కువకు రామని పట్టుబట్టారు. అతి ప్రయాసతో ముప్పావలాకు వాడుగ కుదుర్చుకొని మలక్ పేటకు రాగానే వాడు పేచీ పెట్టే, ఆలరికి భయపడి పావలా లంచమిచ్చి గమ్యస్థానం చేరాను.

మొదటి రోజు కొలువుకు పోవలసి వచ్చినపుడు అడ్డాలు గదుల అన్వేషణకు వెళ్ళవలసి వచ్చేసరికి సాయంత్రం ఐదు గంటలు దాటింది. "కోఠీ"లో దిగాగానే పరిచయస్థులు స్నేహితులు (బహ్మచారులే) కన్పించారు. ఉన్న విషయంచెప్పి, వారి గదులకు రమ్మని ఆహ్వానించారు బంధువులు యిట్లో వుండి బార్డిన్ బాధ పెట్టడం అత ప్రశస్తం కాదని ఒక స్నేహితుని గదికి మళ్ళా మార్చాను. అయితే నేను ఏకాంతాభిలాషిని కవిత ప్రకాశనుకునే అలవాటు గలవాణ్ణి పెద్దన్నగారు చెప్పినట్లు రమణీయ ప్రియ దూతిక తెచ్చి యిచ్చు కప్పురంపు విడెము లేకపోయినను. కనీసం అత్మశాంతిని భోజనం వోట ఖర్చులో దొరుక్కపోయినను, నిరుపహతి స్థితి మైనా కావాలి గదాయని "కాంతల్"లో చేరిన మరునాటి నుండి గదుల కోసరం వెదకడం మొదలెట్టాను

ఒక నెలరోజుల అనంతరం చిన్న సిఫార్సువల్ల 'జాంబాగు'లో రెండు గదులు తీసుకొని వుంటున్న ఒకాయన దయవల్ల, వాటల్లో నాకు ఒకగది అభించింది. ఆ గదిలో రెండు సాలుఖ్యానో లేదో, ఎక్కడలేని అసంతృప్తి కల్గడం ప్రారంభించింది మరి అసమర్థం. పండ్లు లారీలు ప్రజల కోలాహాలాలు నాకు చిరాకు కల్గించాయి మరల బయలదేరాను గదుల అన్వేషణకు

అదేం ఖర్మమో గాని బ్రహ్మచారు అంటే ప్రతి ఒక్కరూ పెడమొగం పెట్టి, "గది అద్దెకివ్వబడును", అనే తమ పనకటనే మోసంచేస్తూ వచ్చారు కొన్నిచోట "మిస్ మ్యు"లో కథానాయకుడుమారిరి నేను ఎంతో మంచివాణ్ణి అని, నాకాళ్ళ పనే యోగ్యతాపత్రాలు చూపిస్తానని అత్మభూషణ నిజమే నమ్కోండి) అరంభించేవాణ్ణి కాని ప్రయోజనం లేకపోయేది హైదరాబాదు హోలీవుడ్ అని పేరుమోసిన "ఇస్లామియా" బజారులో తెలిసినవారుంటే, వారు ఓ పెద్దయిలు వాడుగకు తీసుకొన్నారని తెలిసి వారిని బతిమాలి భంగపడి ఒక గది సంపాదించుకొన్నాను. దాంట్లో నేనున్నది మూడుమాసాలే. కాశీయడానికి కారణాలు చాలా వున్నాయి ముఖ్యంగా అది మనకు పరిపడలేదని చెప్పాలి.

అన్నింటిలో మంచి 'వెంటరు' కదాయని "అబిడ్స్"లో ఒక గదిని ఒక మిత్రుని ద్వారా తీసుకొన్నాను నెలరోజులు తిరిగాయో లేదో, ఆమిత్రుడు ఉపయోగే కారణాల్లాడు యింకో వ్యక్తిని తీసుకొని. వీడ విద్యార్థి అని ఒక్క వారంరోజుల గడిలో వుచుకోమని కోరాడు. మొగమాటం ప్రకారం.... ...ఒప్పుకొన్నాను. వారం తిరిగిపోయింది పనం కదిలిపోయింది. కైగా ఆవిద్యార్థికి స్నేహితుడు మరొకడు అతిథిగా తిష్టవేయడానికి వచ్చాడు. దాంతో ఆ గదికి సలాం కొట్టాను.

భాగ్యనగరం వచ్చినప్పటి నుండి వారానికొకరోజైనా గృహ భాగ్యానికే పణలో వినియోగించేవాణ్ణి. బడీచౌడిలో రాజకపూర్ కిల్లింగ్సువుంటే అక్కడ ఒక చిన్నగది తీసుకొన్నాను. అప్పటికే చాలా గదులు మార్చి వుండువలనవో ప్రతిసారి ఈ మధ్య పెరిగిన 'లోడీ'సంతా రిజాల కెక్కించడంలో విసుగుచెందడంవల్లనో కళ్ళు మూసుకొని వాలుగు మంపాలు గడిపాను అసలు భూమి అంటేనే ఓర్పుకు ప్రతిరూపమని వేదోక్తం. అక్కడ మాత్రం మరీన మురుగు కాలువల పరివృతమైన ఆ వాతావరణంలో వుండలేక పోయాను. దగ్గరలోనే కుర్రిగూడలో గదివుంటే మాట్లాడటానికి వెళ్ళాను.

"నాయనా! ఇక్కడ వాలుగైదు కుటుంబాలవారు వున్నారు. నీ గదికి ఎప్పుడైన అమ్మాయిలు వచ్చే అలవాటు వుందా?" అని ఆ యిటాయన గారి భార్య నన్ను ముదాయిని చేసి ప్రశ్నించింది. ఆత్మ భూషణతో ఆమెను ఒప్పించాను అక్కడ ఆగు కాలువలకు చలవలేకుండా కాలం గడిచి పోయింది అన్నట్ట నా స్థితిని చూసి, మొదట ఆమె వేసిన ప్రశ్నకు కొంచెం బాధ పడి, "అన్నయ్యా నీవు చెప్పిన మర్యదనర్తియిటికి అమ్మాయి లొస్తే అలవాటుంది. అందకని అప్రశ్న వేశాను. మరో విధంగా తలంచవద్దు!" అని అందికంపిత కంఠంతో, కోమల స్వరంతో

రోజులు మారిపోయాయి. కలియుగంలో పాపం పెరిగినట్లు వల్లల బాధ జాస్తయింది. పైగా ప్రపంచంలో వున్న నల్లులన్నీ నాగదిలోనే వున్నట్లు వాటి తోచింది. రాత్రుళ్ళు కూడా లైట్లువేసి జాగరం చేసి, నల్లుల్ని వాత మార్చే యుద్ధకాండలో పది హేను రోజులు గడిపాను. బాడిన మందులు వ్యర్థ ఐపోయాయి. సహారా ఎడారిలో ప్రయోగం కోసం అటంబాంబును వేసిన తర్వాత కూడా అక్కడ ఎలుకలు ఉపద్రవంగా వున్నట్లు, నల్లులు కూడా "యాంటీ" కలిసంపాదించుకొని విజృంభించాయి అప్పటినుండి పది హేను రోజుల పాటు ప్రయత్నంచేసి, బిరాణాట్టి పుస్తకాల వగైరా రాశులందలి నల్లుల్ని వసిగట్టుకొని ఒకరోజు సెలవు పెట్టి దులిపి గదిమార్చే పాను చప్పల్ బజారుకు

గదిమార్చివస్తుంటేల్లా కనీసవసతి ఒక ఫర్లాంగు దూరం వెళ్ళకుపోవడం జరుగుతూండేది. చప్పల్ బజారు గదికి ఆఫీసుకు మరీ దూరమై పోయింది. ఇక లాభము లేదనుకొని, చిట చివరి మార్పుగా నిశ్చయించుకొని. బజార్ ఘాట్‌లో ఒక గది తీసుకొన్నాను ఆ గది యజమాని మహారాష్ట్రం అతను. ప్రాంతీయ భాషాభిమానానికి అపరస్వరూపంగా ఆంగ్లం వచ్చినవాడుకాదు. ఆంధ్రం అసలు తెలియదు హైదరాబాదులో యిన్నాళ్ళు నుండీ వుండటంవల్ల పరిచయస్థులు ఎక్కువైనారు. అందువల్ల పెలవు రోజుల్లో నా గదినిండా స్నేహితులుండేవారు ఇంటియజమాని నా "పాప్యులారిటి"ని సహించలేక నామీద శీతకన్ను వేసి వుంటాడు. నేనులేని సమయాన నామిత్రుడొకాయనవస్తే, అతనిమీద ఈ సుదుత్తమీద చూపినట్లు, అతనితో దెబ్బలాడాడు నాతో చెప్పే పరిచేసుకొనేవాణ్ణే కాని పోట్లాడిన అనంతరం స్నేహితుని మర్యాదకోసమైనా గది మార్చాలివచ్చింది ప్రస్తుతం మిత్రులయింట్లో "ఇస్లామియా" బజారులో వుంటున్నాను భూమిగుండ్ర గావుందని చెప్పడానికి నిర్వర్యంగా తిర్గి నా "ఇస్లామియా" బజారురాకను తీసుకొనవచ్చు భూగోళశాస్త్రజ్ఞులు.

అబ్బా! ఈ విధంగా నేను గదుల కోసం పడ్డ వ్యధలన్నీ చెప్పలేని స్థితి కొంతమంది యింటి కామందులు నా ఉద్యోగం "జాకాలిక్ మైదా శాశ్వత మైందా"అని అడిగేవారు మరికొందరు బడ్డీకొట్టుగది చూపించి ముప్పై నలభై రూపాయలు అశించేవారు. చివరకు గదిలేనివాణ్ణయ్యాను. నేను నివసించిన గదుల విషయం చెప్పేసే యింత రాద్ధాంతమైంది చూసి. చెరిని గదుల విషయం వ్రాయాలంటే పేజీలు తరిగిపోతాయి వితికులైన మీరు చదవడం కష్టం సంపాదకుల వారు ప్రచురించడం అసంభవం. అందువల్ల మీరు పన్నిన్ పైన్ చూసి, చేరకుండా వున్న రెండుగదుల విషయం చెప్పి ముగిస్తాను.

ఒకగది 'లోగుటకుంటు'లో వుంది. అది కుతుబ్ షాహీల వాటిదై వుండవచ్చు అయితా ఫర్వాలేదనీ, గది పేను రూపాయలు అడ్వాన్సు యిచ్చాను. గది బాగుచేయించి సున్నం కొట్టించమని చెప్పి వాలుగురోజులలో చేరితానన్నాను రేపటాన్ని గడువుకు ఒకరోజుముందర. అటువైపు వెళ్ళూ వుండబోయే గదిని ఒక్కసారి చూద్దామనే కుతూహలంతో వెళ్ళి చూచి వెనక్కు తిరిగి వస్తున్నాను.

తిరుగుముఖంపట్టి వచ్చ గజాలు పడిచిన అనంతరం... చుట్టు ప్రక్కలవుండే కొంతమంది కుటుంబాలవారు మందమైన అచ్చ అడపిల్లలుతోడ రాగా తలుపులు తరచుకొని. కర్టెన్సు ప్రక్కను పెట్టి నన్ను పరికంతతో పిల్చారు నాకు అయోమయమైంది. కారణ మేమిటా అని కొని, వాముఖాన్ని నీడలో చూచుకొన్నాను. అయితా నాలో ప్రత్యేకత వున్నట్లుకన్పడలేదు. పిల్చినవాళ్ళు అదిరెయ్యాలకొంచెం అని వచ్చినవాళ్లు వచ్చినట్టు మూడు రోజులు తిరక్కక ముందే ఖపీమని చప్పారని, అగదిలో వుండటం క్షేమకారదని చెప్పారు. మానవతనం పేమకొని అలా అన్నారేగాని వాళ్ళ యిండ్లల్లో ఒక గదియిచ్చా ఖాళీ వుంది, వుండవనిచెప్పలేదు. నేనుండ

(మిగతా 4వ పేజీలో)

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి

అవసరాలు అందరికీ పరిచయమవుతూ ఉండాలనే మాత్రం సామ్యవాద సిద్ధాంతానికి మూలమైనట్టే సామ్యవాద సమాజ స్థాపనకు ప్రణాళికలు అమలు రూపొందించుటలో పర్వప్రాంతాలమధ్య సమానంగా అభివృద్ధిపరచాలన్నది ప్రధానాంశంగా ఉంటుంది. భారతదేశంలో ఆర్థిక, సామాజికాభివృద్ధి కార్యక్రమాల ప్రాథమిక లక్ష్యం, పర్వ ప్రాంతాలను సమానంగా అభివృద్ధిపరచటమేనని. విధ వంచనర్వ పథకాలలో ఉద్ఘాటించడం జరిగింది.

అయితే, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కృషిలో, అరంభశూరత్వంలో, ఈ లక్ష్యసాధన విషయంలో అనేక అడ్డంకులు ఏర్పడుతూన్నాయి వనరులు తక్కువగా వుండటంతో, త్వరితగతాభివృద్ధిని సాధించటానికోసమే అది పిలైనచోట్లనే వాటిని వినియోగించటంజరుగుతున్నది. పశ్చిమ సౌకర్యాలుండి, రవాణా సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు మొదలైనవి పుష్కలంగా వున్న ప్రాంతాలకే వీటిని కేటాయిస్తున్నారు.

ఇన్ని యిబ్బందులెదురౌతున్నప్పటికీ ఒకదానికొకటి వివిధ పంచవర్ష ప్రణాళికలను అమలుపరచి ప్రజల ఆర్థిక, సాంఘిక జీవితంలో మంచి అభివృద్ధి సాధించగలిగింది. అయితే ఈ అభివృద్ధి కృషి కొనసాగిని ప్రాంతాలు యింకా లేకపోలేదు కాబట్టి, ఈ ప్రాంతాలను అభివృద్ధిపరచటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తలంచారు.

ఉన్న కొద్దిపాటి వనరుల సహాయంతోనే దేశంలో ప్రతి ప్రాంతాలలోమాగరిష్ఠ స్థాయిలో అభివృద్ధి సాధించబడేట్లుగా పథకాలను క్రమపద్ధతిన తయారు చేయడం అరంభించాలని, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతా యిటీవల సూచించారు.

ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో వెనుకబడిన జిల్లాలు నాలుగింటిలో "రకంవారి పరిశీలనలు" జరిపిన ప్రణాళిక సంఘం కాలాకు వంయుక్త పరిశీలన సంఘం ఒక ప్రాంతంలో జరిగిన అభివృద్ధి నిర్ణయించటానికి కొన్ని సూచనాలు

(మిగతా 4వ పేజీలో)

అరనికన్నీరు

జి. : ఘువ ఎం. ఎల్. సి.

యావల్లోకము లొమ్ముగుద్దుకొని హాహాకారములు సేయు దుఃఖావేశమున రుద్ధకంఠమయి బ్రహ్మాండంబు స్తంభింప స్వర్గాపాదంబు కగిసే! కవివలో కారిత్యుడా ఆహ్వారుం డా విశ్రాంతిత కాంతిక్షర్తకు సమర్థ్య ప్యాగ కాకాంతియై.

అక్కట! రాజమాటుదెసకాంతిమయాత్ర కుపక్రమించి, మా చక్కని ఆహ్వారుం డడుగుసాచ. మహాత్ముని రక్తమెల్ల వేడెక్కి, సమాధిలో కుమిలి యేడ్చె నిగూఢముగా శ్మశానమే విక్కు మొగంబునైనె. నిక విశ్వములుమ్మలికించుటబ్రమే.

సరమవదించె ఆహ్వారువిశాకరుడన్న వదంబుప్రాయ వ తరములు సమ్మతింపక నిశానికలైనవి దుఃఖవహ్నిచే గరిగిన గుండెతో ఆలజగర్భునిరాణియు మూర్ఛవోయి య ప్పరమ పవిత్రమూర్తి చితిపైబడి, పల్కు విషాదకావ్యముల్.

హాయిగ నిద్రవోయె శరణావని విన్నటిదాక. నీవు క న్మాయ ప్రపంచమే మునిగిపోయిన యట్లయి, దేశమెల్ల హాహాయె ప్రశాంతిస్వర్గం మ మోము ముంచె నికేది దిక్కు హాయీ! యశఖండం కూన్యమయి పృష్టి సమస్తము ఉర్వరి చెడిన్

అనలజ్వాల విధాన నీదు మరణం బాపేక శికాధ్రి కాశ్రీకిన ఖండాంతరముల్ చలించినవి నీ కీర్తివహాంబు పోకవి కావేది మహాన భావ! భరతక్ష్మాచక్రమున్ మందిరాగ్యను గాంచి. యొసంగి పోయితివ ఛాయాచిత్ర సత్రావళుల్.

బురలన్ గొట్టుచున్న దిప్పుడును నిప్పుల్ ప్రక్కుచున్ వంగర వ్యసనవ్యగత వెయిబాలుకుల పర్వంబైన కైదీయ రాహుని 'నహూష్' యను పతాద్యయము బాగ్రహించి లంఘింప పాహమేదన్ చెలరాడె నిప్పుడెవరన్నా! మాతృసంతకుల్.

ఆయోధవాయత్తమైక్తి ఝుళిపించు పగవానిగుండెలో బాకుపోటు కులమతోన్మత్తవాజుల నృత్యమరిట్ట కక్కులకల్పెంబు గలుగు రౌతు ఆ బరి బు చిలికుమని బ్రిలిపైబడ్డ తమకని ధైర్యమందగ పగంబు బావూజి వారసత్వమునకు బంగారు నీగుపోసిన కాంతి వీరవిధుడు

చలుః ఖద్దరు దాల్చి భూతలవధూటి
పక్కమని నవ్వు నవ్వినవగిది దోచు
జహ్వాసుడు కన్నమూసిన తణమున దు
హైందవము రిక్కలిచై యంగలార్చి.

శిలపై చెక్కిన బొమ్మవె పొడమి భస్మీభూతమైచన్న నీ విలసన్నాళ్ళ కాయ ముక్ భరతదేశి రక్తగర్భంబు లో పల నిక్షిప మొనర్చ పోయితివె? జహ్వారాయా! నీ కూర్మిత ముల్లకువ సల్పదికొట్ల కీడ్క పరమాప్తు డెన్నడి భూస్థలిన్

(అలైన్ 1వ తేదీన లిటిస్లేటివ్ కౌన్సిల్‌లో చదివిన పద్యాలు)

చైనాలో ప్రజల సరికయాతనలు

(చిలీదేశపు ప్రఖ్యాత కవి పాబ్లో నెరూడా ఇటీవల ఆ దేశపు ముఖ్య పట్టణంలో ఇచ్చిన ఒక ఉపన్యాసం అక్కడ వున్న రైతాంగ ప్రజా రిపబ్లిక్ వర్తక ప్రతినిధికి ఆగ్రహం కలిగించింది. నెరూడాను ఆ ప్రతినిధి చాలా గట్టిగా విమర్శించాడు ఈ దిగువ లేఖలో నెరూడా తాను ఉపన్యాసంలో చెప్పినదేమిటి? రైతాంగ వర్తక ప్రతినిధికి ఆగ్రహం ఎందుకు కలిగింది? అనే విషయాలను వివరిస్తున్నాడు.)

ఇటీవల నేను పాంటియాగోలో యిచ్చిన ఉపన్యాసం చిలీలోని రైతాంగ ప్రజా రిపబ్లిక్ వర్తక ప్రతినిధికి ఆగ్రహం కలిగించింది

ఆయనకంతకోపం రావడానికి నేను చేసినదేమిటి?

మొదటి విషయం, పాతిక అణు ఆయుధ పరీక్షల నిషేధపు టొడంబడికను అమెరికన్ కాంగ్రెస్ ఆమోదించినందుకు నేను ఆ కాంగ్రెస్‌ను అభినందించాను. రెండవది క్యూబా నుంచి అణు ఆయుధ స్థావరాలను ఉపసంహరించి వుండకూడదనే రైతాంగ ప్రజా రిపబ్లిక్ అభిప్రాయంతో నేను ఏకీభవించడం లేదని చెప్పాను. క్యూబా నుంచి అణు ఆయుధాలను ఉపసంహరించి వుండకపోతే ఏమయ్యేది? క్యూబా విప్లవం సాధించిన దానిలో ఏమీ మిగిలి వుండేదికాదు. శిథిలమైపోయిన పట్టణాలు కాలిపోయిన మానవ కళేబరాలు తప్ప ఏమీ వుండేవికావు. ఈ భూగోళం మీద చాలా చోట్ల అణు ఆయుధాలు పేలి ఎంతో మంది మరణించి వుండేవారు. ఎంతో ఆస్తి నాశనమై ఉండేది.

అణు యుద్ధం మనలను భయపెట్టేదిష్టి బొమ్మకాదు ఒక్కరోజులో దాదాపు మానవజాతి అంతా తుడిచి పెట్టబడుతుంది అలాంటి యుద్ధం ఎవరు కావాలంటారు? మతిలేని వారు పిచ్చివారు, దుర్మార్గులు మాత్రమే అది కావాలంటారు.

శాంతి ఉద్యమానికి విరామంఅంటూ లేదు మానవుడు తోటి మానవుడు చేసే దోపిడీకి వ్యతిరేకంగా సాగించే పోరాటంలో వెనుకంజ వేయడమనేది లేదు. శాంతియుత సహజీవనంఅంటే సోషలిస్టు ప్రపంచం యొక్క శక్తిని గుర్తించడమన్నమాట, శాంతియుత సహజీవనం శాంతికోసం ప్రపంచమంతటా కొనసాగే ప్రజా ఉద్యమం విరుగుడలను దాచి కున్న శక్తిని తెలియజేస్తోందన్న మాట బ్రహ్మాండమైన సోషలిస్టు శక్తులు ఇప్పుడు ఉనికిలో వున్నాయని, అవి సమాజాన్ని మార్చివేస్తూ విజయాలు సాధిస్తూ పురోగమిస్తున్నాయని అంగీకరించడమన్న మాట "

నేను ఇంకా ఇలా కూడా అన్నాను: "ఈ విషయాలను గురించి మన పాలకులను, మనస్సులను మధ్యకు చీల్చే యీవిధానాన్ని గురించి నీ మాట్లాడాలని నాకు లేదు కాని. ఇంకో గత్యంతరం లేదు రైతాంగాన్ని అనలంబిస్తున్న యీ కకివమైన అంతరంగిక విదేశాంగ విధానాలకు మూలకారణం వ్యక్తి ఆరాధనా తత్వమేనని నాకుఅనిపిస్తోంది. రైతాంగ సందర్శించే ప్రతివారికి స్టాలిన్ కాలంలో జరిగినవే తిరిగి జరుగుతున్నట్లు కనిపిస్తుంది. ప్రతివీధిలోను. ప్రతిఇంటిలోను పైన మావో సేటుంగ్ చిత్రపటాలు కనిపిస్తాయి. నిరంకుశాధికారం సహచరులు మావో సేటుంగ్‌ను ఒక దేవునిగా తయారుచేసి, ప్రజలకు కనబడకుండా వుంచారు అతని ఆజ్ఞానుసారమే వారు మార్క్సిజాన్నికి. ఆధునిక చరిత్రకు వ్యాఖ్యానాలు చెబుతారు ఆ పాయకుని చిత్రపటం ముందు రైతులు వంగి నమస్కరిస్తారు. ఇదేనా కమ్యూనిజం? కాకపోగా ఇది హాస్యాస్పదమూ అనంగీకారమూ, బూటకమూ అయిన మతారాధన."

చైనాలో యీ వ్యక్తి ఆరాధన తత్వం విషాదకరమైన ఫలితాలకు దారితీస్తోంది. అలాంటిది తిరిగి జరుగుతాయని మనం వూహించలేదు. నాకు తెలిసిన ఒక చైనా రచయిత్రి వంగతి చెబుతాను. ఆమె పేరు టింగ్ లింగ్, చైనాలోని నవలా కారులలో అత్యంత ప్రముఖురాలు. పశుత్వ బహుమతిని పొందింది. చైనా రచయితల సంఘం వాయకులలో ఒకతె. ఈ మధ్యనే అంతర్థానమై పోయింది మొదట ఆమెకు ఒక

(మిగతా 4వ పేజీలో)

పాబ్లో నెరుడా

మన విద్యావిధానంలో మార్పులు

భారతదేశం స్వతంత్రమైన తరాత ఆర్థిక రాజకీయ సంస్కరణలతో పాటు విద్యా విధానంలో కూడా అనేక సంస్కరణలు జరుగుతాయని ఆశించబడింది. అందుకే స్వరాజ్యోద్యమంలో విద్యకు సంబంధించిన స్వభాషోద్యమం కూడా ఒక ముఖ్య భాగంగా వుంటూ వచ్చింది ఆంగ్లేయ విద్యా విధానపు భావదాస్యానికి ప్రముఖ కారణ అనే విషయం గాంధీజీ అనేక సార్లు అంగీకరించారు. స్వరాజ్యం వచ్చిన వెంటనే విద్యా విధానంలో తీవ్రమైన మార్పులు రావాలని గాంధీజీ కలలు గన్నారు. ఆంగ్ల విద్యా విధానం యొక్క లక్షణాలు అవి యెలా అవరణలో కి వల్సాయో తెలుసుకుంటే, భారతజాతిపై దాని దుష్ప పరిణామాలేలాంటివో మనకు తెలుస్తాయి

ఆంగ్ల విద్యావిధానానికి మూలపురుషుడు మెకాలే. 1884 సంవత్సరంలో గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో ఇతడు నా యభిప్రాయపడ్డాడు మెకాలే తాను ప్రవేశపెట్టిన ఆంగ్లవిద్యావిధానం యొక్క లక్ష్యాన్ని వివరిస్తూ ఇలా వ్రాశాడు: "మనకు మనం పరిపాలించే కోట్లాది ప్రజలకు మధ్య దుభాషీలుగా పనిచేసే వర్గాన్ని, రక్తంలోను రంగులోను భారతీయులుగా వుంటూ అభిరుచిలో భావనలో, భాషలో బుద్ధిలో ఇంగ్లీషువారుగా వుండే వర్గాన్ని నిర్మించడానికి మనం విశ్వప్రయత్నం చేయవలసివుంది "

మెకాలే నిర్వచనాన్నిబట్టి ఆంగ్లేయ విద్యా విధాన యొక్క ముఖ్య లక్ష్యం భారతీయులను రూపురేఖలలో భారతీయులుగానే వుంచుతూ, భావాత్మకంగా గొప్ప మార్పులు తెచ్చి ఆంగ్లేయులకు భావదాసులను చేయటం ఈ లక్ష్యాన్ని పాటించటంలో మెకాలే, అతని తర్వాత వచ్చిన ఆంగ్లేయ పరిపాలకులు ఆశించిన ఫలితాన్నే పొందారు.

భారతీయులు స్వాతంత్ర్యప్రియులు స్వేచ్ఛా కాముకులు. సంస్కృతి ధర్మములయందు వారికి విశ్వాసము మెండు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకోసం పోరాడటం ప్రాణాలు వదలటం వారు ధర్మంగా భావిస్తారు ఈ ధార్మిక ప్రేరణ వారికి భారత చరిత్ర పాఠ్యాంశాల నుండే లభిస్తూ వుంటుంది రామాయణ, మహాభారత ఇతిహాసాలు మొదలుకొని గడిచిన పలు సంవత్సరాల భారతీయ చరిత్ర అంతా ధర్మాగాథలతోనే నిండి వుంది భారతీయ సాహిత్యం ధర్మగ్రంథాలు అన్నీ ధార్మిక పోరాటాల యొక్క వర్ణనలతోనే నిండివున్నాయి ఆ చరిత్ర సాహిత్యాలయొక్క అధ్యయనం ప్రతి భారతీయుని పాతివ్రత్య పోరాటంకోసమే పురికొల్పుతుంది. ధర్మరక్షణకొరకే పిలుపునిస్తుంది ఆ ప్రేరణకు విద్య వయస్సు కులం మతం మొదలైన వాటుచిత పరిధులతో సంబంధం లేదు. ధర్మంకోసం ప్రాణాలిచ్చిన స్త్రీ బాలవృద్ధులనేకుల చరిత్ర లే ఇందుకు నిదర్శనము. ఈ మొదటి సత్యాన్ని ఆంగ్లేయులు గుర్తించారు. భారతీయులకు వారి నిజమైన చరిత్ర పాఠాలు తెలియకుండా చేయాలని సంకల్పించారు అనేక స్వర్ణయుగాలతో సంస్కృత భాషనే వీరికి దూరంచేస్తే కూడిన అత్యంత వైభవోపేతమైన భారతీయ ఇతిహాసాన్ని కాలగర్భివేసి గత వేయి సంవత్సరాల నుంచి వున్న పరాభూత చరిత్రను బానిసత్వపుట్టాలను యెక్కువగా వర్ణించి కొత్త తరాలు వారాగా ఆ చరిత్రలే ఆనాటి నుండి నేటివరకు విద్యార్థులకు పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించబడివున్నాయి అని మాత్రమే చదివే విద్యార్థులు భారతీయ ఇతిహాసాలలోని మహోజ్జ్వల పట్టాలు ఎలా తెలుసుకోగలుగుతారు? ఆ దువలన పరాధీనంగానే మన జాతి గత చరిత్రపై మన్నన భావ విదేశీయ చరిత్రలపై ఆదర భావ మన విద్యార్థులలో పెరుగజొచ్చాయి ఈ విధంగా ఆంగ్లేయులు వేసిన మొదటి పలకే భారతీయులు సులభంగా పట్టులైనారు. ఆ విషవలయం యొక్క విచ్ఛేదన ఈ నాటికీ జరగక పోవడం భారతీయుల దురదృష్టము.

రెండవది, మహమ్మదీయులనేక సార్లు భారతదేశంపై దండెత్తారు. అనేక సార్లు రాజ్యాలాక్రమించారు. ఐనా భారతదేశంలో తమ పామాన్యం స్థిరపరచుకోలేకపోయారు. కారణం వారికి తెలియదు కేవలం ధర్మాన్ని కూడా అందరి యేముందో తెలియని అంధులవుతారు. ఈ స్థితిపు అలోచనా ఫలితమే మెకాలే ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్యా విధానము. ఆ విధానమే నేటివరకు విజయవంతముగా నడుస్తూ వున్నది మెకాలే తన తండ్రికి యొక్క ఆఖరి మెకాలేకు వ్రాసిన లేఖలో ఇలా అన్నాడు: "ఇంగ్లీషు భాష నేర్చుకోవడం హిందువులెవరూ తమ మత ధర్మములు నంటిపెట్టుకొని వుండరు" ఈ విద్యా విధానం ద్వారా మెకాలేకు తన ఆశయం కలదో దీనివలన తెలుస్తుంది. ఆశించిన విధంగానే జరిగింది. పాశ్చాత్య పాలకులు భారతీయులకు ప్రేమ పంచింది అందువలన క్రమంగా ధర్మగ్రంథాలు చదివే అవకాశం, చదివి అర్థం చేసుకొనే యోగ్యతలు పోయాయి. దానివలన స్వధర్మం మీద అభిమానం పోయి పాశ్చాత్య జాతిపై జాత్యాభిమానం ప్రబలిపోయింది స్వదేశీయమైన దంతా చెడిపోయినది బూజు పట్టినది, విదేశీయమైనదంతా మంచిదనే భావన వ్యాపించింది దాని చెడు ప్రభావమే అనేక రంగాలలో ఈ నాటికీ కనపడుతున్నది. కాంగ్రెసు చేపట్టిన పోషణిష్టు విధానం. రాజకీయ బోంట్ల శ్యాపిటలిజం మొదలైనవన్నీ రాజకీయ రంగంలో ఈ విదేశీ వ్యామోహంవలన కలిగిన చెడు పరిణామాలనిపిస్తుంది సాంఘిక సాంస్కృతిక రంగాలలో అది విశృంఖల విహారమే చేస్తున్నది. క్రమంగా స్వజాతి, స్వధర్మం, సంస్కృతులను గురించి లోచించే చదువుమైనా లేకుండా కేవలం యువకుల మస్తిష్కాలు నిర్జీవమవుతున్నాయి ఆంగ్లేయ విద్యా విధానం యొక్క దుష్ట పరిణామాలలో కెల్లా ప్రముఖమైనది జాతిని నిర్వీర్యంగా, నిష్ప్రజ్ఞగా చేసిన ముఖ్య పరిణామమిది.

ఆంగ్ల విద్యావిధానాన్ని ప్రవేశపెట్టే మూడవ లక్ష్యం క్రైస్తవమత ప్రచారము. భారతదేశంలో క్రైస్తవ ప్రచారకులను తయారుచేయటంకోసం ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంగ్లీషు విద్యను ప్రచారంలోకి తెచ్చింది

ఆచారణంగానే భారతదేశంలోఅనేక మిషనరీ పాఠశాలలు పుట్టాయి. ప్రారంభంలో మద్రాసు కలకత్తా, బొంబాయిలలో క్రైస్తవ మత ప్రచారకులను తయారు చేయడానికి అనేక పాఠశాలలు తెరువబడాయి అనే క్రమంగా దేశమంతా వ్యాపించాయి. ఈ విధంగా క్రైస్తవమత ప్రచారం ఆంగ్ల విద్యా వ్యాప్తియొక్క ముఖ్య లక్ష్యాలలో ఒకటైనప్పటికీ

ప్రభుత్వ ఆదరణ ఉద్యోగ వ్యాపారావకాశాలు, గౌరవ మర్యాదలు మొదలైనవి కూడా ఆంగ్లవిద్యా వ్యాప్తికి ప్రబల కారణాలుగా కనపడుతున్నాయి. 1884 సంవత్సరంలో తన స్వగ్రామం వదలిపెట్టి ఇన్‌స్టిట్యూట్‌లో చదవటానికి వెళ్ళిన శ్రీ లాల్ బిహారీడే అనే సుప్రసిద్ధ భారతీయుడు ఆంగ్లాన్ని గురించి పొగడుతూ ఈ విధంగా వ్రాశాడు. అది దేశ పరిపాలకుల భాషగానట్టి చక్కని జీవన శక్తి పొందటానికి, ఐహిక ప్రయోజనాలన్నింటికీ ఆంగ్ల భాషాజ్ఞానము అత్యంత అవసరము" నేటికీ ఈ అభిప్రాయమే విద్యాసంస్థల దరిలో ప్రబలముగా కనపడుతున్నది. నేటి విద్యావిధానంలో విద్యార్థుల విజ్ఞాన వికాసములకుగాక జీవన భృతికోసరకి యెక్కువ ఉపయోగపడుచున్నది. విజ్ఞానవికాసముల పేర్పు విద్యకంటెకూడా ఈ విద్యపై ఆకర్షణ మెండుగా వున్నది.

ఆంగ్ల విద్యా విధానాన్ని నిరసిస్తూ గాంధీజీ ఇలా వ్రాశారు: "దేశంలోని విద్యా విధానం తప్పకుండా ప్రాతిపదికలపై జరిగింది భారతీయ విద్యావిధానం ఎదకూ కొంగారిదని ఆంగ్ల పాలకులు చిత్తశుద్ధితో విశ్వసించారు. అది పాపంతో నిండివుంది ఎందువల్లనంటే భారతీయులైన మన రీతి రాన్ని, మనసును ఆత్మను వంచివేయడానికి అది ఉద్దేశింపబడింది

"నేనే విద్యావిధ

ఆదివారం గ్రహఫలం

5-7-1964 మొదలు 11-7-1964 వరకు

గ్రహస్థితి

మేషంలో గురువు, వృషభంలో కుజుడు వక్రీకృతుడు మిథునంలో రవి రాహువులు. కర్కాటకంలో బుధుడు ధనుస్సులో శేషుడు కుంభంలో వక్రీకరించి మేష వృషభ, మిథున కర్కాటకాలలో చంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

మీ శక్తి సామర్థ్యాలకు రాణించే కాలం. ఏ పనిచేసినా కలసివస్తుంది. గౌరవ మర్యాదలకోసం ఎక్కువ డబ్బు వెచ్చించి తిరుగుతారు. మిత్రుల తగాయిదాలలో మధ్యవర్తిత్వం చేస్తారు. మీ మాటకు విలువ అందరూ ఒప్పుకుని మిమ్ములను సంతోషపరుస్తారు. విద్యార్థులకు అనుకూలించును. దూరపుచుట్టాలు మీ దర్శనంకోసం వస్తారు. అదాయం బాగుంటుంది. అందరిని వశంలోపరచడానికి, వాహనములు యంత్రములకొరకు, ఎక్కువగా డబ్బు ఖర్చుచేస్తారు. స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు లాభించును. శుభకార్యాలు మీ మిత్రులు. ఆహ్వానం అందుతాయి. ఉద్యోగం, ప్రశాంతంగా సాగిపోతుంది. పరిశ్రమలు, ఉత్పత్తి వ్యాపారం అభివృద్ధి పరుస్తారు. 8, 9 లో తూర్పు దేశంనుంచి జాబులు వచ్చును. ప్రయాణంలో వినోదాసక్తి పెరుగుతుంది.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

సంఘ రాజకీయాలలో మీ ఉద్దేశాలకు, అభిరుచులకు తగిన అవకాశాలు లభించును. మీ ప్రయత్నాలకు అధికారులు ప్రోత్సాహాన్నిస్తారు. వాహన సుఖం పొందుతారు. గౌరవ పదవి లభించే సూచనలున్నవి. మీ ఎదుటపడిన వ్యక్తి మీకు వ్యతిరేకించలేడు. పిల్లల శుభకార్యాలలో చేపలుకలిసివచ్చును. లలిత కళలయందు, సాంకేతిక విద్యకు సంబంధించిన కృషియందు మీ ప్రయత్నాలు వెరవేరుతాయి. కుటుంబంలో అనుకోని బంధువులు దిగుతారు. బయట నిలబడిపోయిన పెద్ద పెద్దకాలు చేతికందును ఇన్స్యూరెన్సుకు సంబంధించిన పనులు పూర్తి అవుతాయి. దావ ధర్మాలు చేస్తారు. వారాంతమందు శుభవార్తలందుతాయి. కోర్టు వివాదాలు అనుకూలంగా పరిష్కారమవుతాయి. వృత్తి వ్యాపారాలు లాభించును.

మిథునం

(మృగశిర 3, 4, ఆరుద్ర పునర్వసు 1, 2, 3)

అతిగా ఎవరిని నమ్మకండి. మంచి మాటలతో మోసం చేయడానికి ఒకరిద్దరు తయారుగా ఉంటారు వారు అరిచేతిలో స్వర్గం చూపిస్తారు. అందును గురించి ప్లాన్లు సిద్ధంగా తయారుచేసి ఉంచుకుంటారు. ఇతరులకు మాటఇచ్చే ముందు, కుటుంబంలో ముఖ్యమైన వారితో సంప్రదించండి. కావలసిన డబ్బు చేతికందుతుంది. ఖర్చు ఎక్కువ విషయంలో జాగ్రత్తపడడం మంచిది స్పెక్యులేషన్‌లో అదృష్టి పెరుగుతుంది. సంతాన సుఖములు జరుగుతాయి. వారి పైవిద్యనుగురించి దూర ప్రయాణాలు చేస్తారు విందులు వినోదాలలో పాల్గొంటారు అధికారుల ఆదరాభిమానాలు పొందుతారు. దైవ చింతన కార్యాలలో పాల్గొంటారు. నూతన పరిచయాలు చేస్తారు. వృత్తి వ్యాపారాల అభివృద్ధికి ప్రోత్సహించే వారుంటారు. 8, 9 లలో ముఖ్యమైన పనులు పూర్తిచేస్తారు.

కర్కాటకం

(పునర్వసు 1, పుష్యమి, ఆశ్లేష)

మీ మేలు కోరి సహాయం చేసేవారుంటారు. కొందరు అసూయాపరులు మీ మీద కొండెలు చెప్పి, అధికారుల మనసు పాడు చేయడానికి ప్రయత్నిస్తారు. ఎవరు ఏమి చేసినా మీకు దైవబలం ఉండడం వల్ల పనులు అంచనా ప్రకారం సాగిపోతాయి. భాగస్తులతో చర్చలు జరుపుతారు. గౌరవ మర్యాదలు పెరుగుతాయి, స్థిరాస్తికి సంబంధించిన అగ్రిమెంట్లు వ్రాతకోతలు పూర్తిఅవుతాయి. విద్యా ప్రయత్నాలు ఒప్పు వారి సహాయం ఉంటుంది. దయా దక్షిణ్యాలకు, పుణ్యకార్యాలకు డబ్బుఖర్చు అవుతుంది మొదటిమూడు రోజులలో చిత్రమైన కార్యాలు పూర్తి అవుతాయి స్పెక్యులేషన్ లాభిస్తుంది. వాహనములు, యంత్రముల వల్ల లాభపడతారు. వైద్య వృత్తిలో సంబంధమున్న వారికి అభివృద్ధి కనిపిస్తుంది. ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకుంటారు.

సింహం

(మఘ పుబ్బ, ఉత్తర,)

అదాయం పెరుగుతుంది అందును గురి చిదనే కృషి అనుకూలిస్తుంది. కుటుంబ ఖర్చులు విశేషంగా పెరుగుతాయి మీయందు అదరాభిమానాలు చూపించేస్నేహితులుంటారు. పది మందిలో మీ గౌరవం పెరగడానికి కాలం కాగుంది సంతానవల్ల సంతోషం కల్గుతుంది బంధువులతో లోగడ కల్గిన స్వల్ప అభిప్రాయ భేదాలు వర్దుకుని. ఎక్కువగా తనపుపర్వడుతుంది. ఒకరి కొకరు మాటసహాయంతో ఉపకారాలు పొందుతారు వివాదాలు రాజీగా పరిష్కారమవుతాయి ప్రాత్యవర్గం అభివృద్ధిగా ఉంటారు. శుభకార్యాలు చేసేసంతృప్తిగా నెరవేరుతాయి మీ పై అధికారుల దృష్టితీరు మీమీద పడతాయి వృత్తి వ్యాపారాలు అంచనాప్రకారం సాగిపోతాయి. 8 9 లలో సంతోషవార్తలు అందుతాయి ఉష్ణాధిక్యం చేయవచ్చు.

కన్య

(ఉత్తర 2 3 4 హస్త, చిత్త 1, 2)

మీకు కానలసిన అంగబలం, మనుష్యబలం ఉంటుంది. గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. అందరిమాటలు తొందరగా నమ్ముతారు. మాటఇచ్చి దానిని నిలబెట్టుకొనుటకు. మీ సుఖాన్ని కొంతవరకు త్యాగం చేస్తారు. భార్యాపక్ష బంధువులవల్ల నిందలు. సహాయాలు కలిగే సూచనలున్నవి. సిద్ధాంతాత్మక కార్యకలాపాలలో శ్రద్ధ వహిస్తారు. అదాయం బాగుంటుంది. మోసంచేసి మీ దగ్గిర డబ్బులాగడానికి కొందరు ప్రయత్నిస్తారు ఆస్తి పాస్తులకు సంబంధించిన లావాదేవీలలో జాగ్రత్త అవసరం. పెట్టుబడులు పెంచే సమయం కాదు పిల్లలవల్ల కొంత అశాంతి కన్పిస్తుంది అధికారులను తృప్తి పరచడానికి దండుగఖర్చులు చేస్తారు. వృత్తివ్యాపారాలలో విధానంగా ఉండవలసిన సమయం. ఉద్యోగంలో పెద్ద పనులు సాధించ కల్గుతారు, 10 11 లలో ప్రయాణసూచనలున్నవి.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉత్సాహంతోను ధైర్యంతోను, సమయ సందర్భాలు ఆలోచించి జాగ్రత్తగాఉంటారు కొన్నిఅనవరమైన ఇబ్బందులు మధ్యమధ్య వస్తూఉంటాయి. మనసులో ఉండే ఆలోచనలు, జరిగే విషయాలకు, సంబంధముండదు శుభకార్యాలలో చేపలకు ఆటంకాలు కలుగచేసే వ్యక్తులు ఒక రిద్దరు ఉంటారు. నిష్ఠూర్యాలతో పనులు అవుతూ ఉంటాయి. పిల్లలఆరోగ్యాలు తృప్తిగా ఉండవు. భారి ఎత్తున అదాయం పెంచే కృషి చేస్తారు. ఖర్చులు మీకు తెలియకుండా వచ్చి పడతాయి కుటుంబంలో మన స్పర్థలు. అవారోగ్యాలు కనిపించును. మాట గౌరవం కోసం మీరు కొంతశ్రమపడతారు. చిత్రకళలందు ఆసక్తి పెరుగుతుంది. వృద్ధులతో అభిప్రాయ భేదాలు కన్పించును. రాజకీయాలలో తీరిక ఉండదు. అనుకోని డబ్బు చేతికందుతుంది. వృత్తివ్యాపారాలు యధాతథంగా సాగిపోతాయి. ఉద్యోగంలో మార్పు ప్రయత్నాలు చేస్తారు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీ విశాల హృదయాన్ని. మంచితనాన్ని అందరూఅపార్థంచేసుకుంటారు. మీ సహాయాన్ని పొందుతూ మీ వెనుక గోతులు త్రవ్వుతారు. ఎదుటి వారి మాట కాదనలేక, దుబారా ఖర్చులు ఎక్కువగాచేస్తారు. కుటుంబంలో భార్యా పిల్లలవల్ల మాటవస్తుంది ఇతర కారణాలవల్ల ప్రయాణాలు చేయలేకపోతారు ముఖ్యంగా బంధుమిత్రులవల్ల వాదోపవాదాలు కల్గుట. మీకుగ్రంథారోపణములో పలకక్కలును. పనులయందు అశ్రద్ధకన్పించును. అప్పుడప్పుడు. విసుగురలకోపం పై భాగ్యం కల్గుతూఉంటుంది. కాలాలని బంధువులతో విరోధం తెచ్చుకుంటారు. వ్యవసాయపు పనులకు పెట్టుబడులు పెంచుతారు. అగ్రిమెంటుపనులుజరగవు. 6 నుంచి 9 లోపల ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. వివాద జయం కల్గుతుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

శ్రమ అధికంగా ఉంటుంది. అదాయం పెంచడానికి స్పెక్యులేషన్ వంటి దురాశలకు పోతారు. అందుకు తగినట్లు అటువంటిమనుష్యులు దగ్గిరకు చేరుతారు. కొన్ని సందర్భములలో కుటుంబంలో వారే మీకు వ్యతిరేకులౌతారు. శుభకార్యాలలో చపలను గూర్చిన ప్రయత్నాలు అనుకూలించును వృథా ఖర్చులవుతాయి. కొందరికి సంతాన ప్రాప్తి కలిగే సూచనలున్నవి. పరిశ్రమలు లాభించును. సహాయం చేసే స్నేహితులు లభిస్తారు. విద్యార్థుల సమస్యలు అనుకూలంగా పరిష్కారమవుతాయి. బంధువులను నమ్మి అనవసరపు బాధ్యతలు పెంచుకుంటారు. అధికారులను కలుసుకుంటారు. వారి వల్ల మాట వస్తుందనే భీతి కల్గుతుంది. ప్రయాణాలు చేయకండి. వృత్తివ్యాపారాలలో టాక్సులకుసంబంధించిన అశాంతి కన్పించును. వారమధ్యలో సంతోషవార్తలందుతాయి.

మకరం

(ఉత్తరాషాఢ 2 3, 4. శ్రవణ, ధనిష్ఠ 1, 2,)

పరిస్థితులు మెరుగుగా కనిపించినా ఆరోగ్య కారణాలవల్ల, శ్రమవల్ల, ప్రతిపని భారంగా తోస్తుంది. చేసినపనే తిరిగి చేయవలసి ఉంటుంది. వ్యయ ప్రయాసలతోర్చి పనులు చక్కచేసుకుం టారు బంధువృదికల్గుతుంది. భూములు గృహములకున్న బంధించిన పెట్టుబడులు పెంచుతారు. వ్రాత కోతలు పూర్తి అవుతాయి నూతన కాంట్రాక్టులు సంపాదిస్తారు. ప్రయాణమూలకంగా కార్యసిద్ధిపొందుతారు పుణ్యకార్యములయందు శ్రద్ధ పెరుగుతుంది. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. విద్యా సంబంధమైన కృషి అనుకూలిస్తుంది. కుటుంబ పెద్దల ఆరోగ్యం తృప్తిగా ఉండకపోవచ్చు. కోర్టుకేసుల వ్యవహారాలు మీ అంచనాప్రకారం పూర్తి అవుతాయి. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. వ్యవహారాలు తృప్తిగా సాగుతాయి. వృత్తివ్యాపారాలు యధాతథంగా సాగిపోతాయి. ఉద్యోగంలో గౌరవం పెరుగుతుంది.

కుంభం

(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3.)

ఆర్థిక విషయాలలో అందరినీ తొందరగా నమ్మడంవల్ల కొన్ని ఇబ్బందులు పట్టాలు కిలుగు అవకాశాలున్నవి. మోసపోకుండా జాగ్రత్తపడండి. మీకు దైవబలం ఉన్నందువల్ల ఎప్పటికప్పుడు వచ్చే ఇబ్బందులనుండి బయటపడ కల్గుతారు. కొద్ది అసూయాపరులు ఉన్నా వారివల్ల అవకాశాలు రావు. వ్యవసాయపుపనులు చురుకుగాసాగుతాయి. అధికారులను కలుసుకుంటారు. ప్రభుత్వ కార్యాలకు సంబంధించిన పనులు చక్కపడతాయి. నూతన గృహనిర్మాణ యత్నాలు చేస్తారు. కాంట్రాక్టు పనులకు నౌకర్లను పెంచుతారు. పిల్లల శుభకార్యాలు కావాలని వాయిదా వేసుకుంటారు. విద్యా ప్రయత్నాలు వెరవేరుతాయి. వారాంతమందు శుభవార్త లందుతాయి. వృత్తి వ్యాపారాలు లాభించును. ఉద్యోగంలో నూతన ప్రయత్నాలు చేస్తారు.

మీనం

(పూర్వాభాద్ర 1. ఉత్తరాభాద్ర, రేవతి

కరకరాల బాధ్యతలు పెరుగుతాయి. నూతన వ్యక్తులతో వ్యవహరించవలసి ఉంటుంది. కొన్ని విషయాలలో చిన్నచిన్న చేదులు వస్తాయనే అనుమానాలు పడతారుకాని. వాటి వల్ల మీకు ఏవిధమైన ఇబ్బందులు వచ్చాలు, ఉండవు. కావలసిన డబ్బు అనుకొన్నప్రకారం చేతికందక కొద్దిగా పద్దుబాట్లకు ఇబ్బందులు పడవలసి ఉంటుంది. ఒక మిత్రుని సహాయంతో పద్దుబాటు చేసేసుకుంటారు. పిల్లలను గురించిన ప్రయత్నాలు చేస్తారు. వైజ్ఞానిక రంగంలో నూతన విషయాలు తెలుసుకోగలుగుతారు. దైవచింతన పెరుగుతుంది. సత్కార్యాలలో పాల్గొంటారు. పాడిపంటలుఅభివృద్ధిగా ఉండును. వివాద పరిష్కారమవుతుంది. స్వల్ప నిమార్యాలువచ్చే అవకాశాలున్నవి. వృత్తి వ్యాపారాలు యధాతథంగా సాగిపోవును. 6, 7 లలో సంతోషవార్తలు వింటారు.

గడుల గందరగోళం

(8 వ పేజీ తరువాయి)

లోయేగది యజమానిపై ద్వేషంతో చెప్పారనుకుందామా అంటే, అంతమంది ఎలాఅంటారు అనేఅనుమానం వచ్చింది అసలు విషయం తెల్సుకోవాలని. దబాయింపు స్వరంతో అతగాణ్ణి అడిగితే 'గిల్టీ'గా ఫీలై, యిచ్చిన అడ్వాన్సు వాపసు చేసాడు నేరస్తుడు మాదిరిగా దయ్యాల సంగతి దేవుడెరుగు. మొత్తానికి ఆగదిలో చిప్పి చెప్పలేని ఒక లోపముందని తేలింది. మొత్తం మీ గదిలేని బాణ్లిగా మిగిలిపోయాను.

మొన్నటి మధ్యనే ఒకగదిచూసాను. మంచిసెంటరు, చలనిగాలి, అందమైన మీద అయినా నిశ్శబ్దమైనచోటు. అన్ని విధాల బాగుంది. సాయంత్రం వరండాలోకి వస్తే రోడ్డుమీద వింత గొల్పే చక్కని సీనాలోక చిలుకల రంగులు అనుభూతికి అనరాలయిస్థావరం. ఆగది తీసేసుకుందామనుకుంటూండగనే అనుకోకుండా ఒక మిత్రుడు పోటీ తగిలాడు. ఆతనితో రాజీ వయస్కాలకు వస్తున్నాను అంతర్జాతీయ ఎత్తున రహస్యంగా. లేనిచో ఇంటి యజమాని అద్దె పెంచగలడు ఫలితం పరమేశ్వరునికి తెలియాలి.

ఇంతబాధ ఎందుకు గవర్నమెంటు క్వార్టర్సు సంపాదించు కొందామా! అంటే కనీసం సీనియారిటీ లిస్టులో వేలకు వేలు వుంటారని తెలిసింది. అందువల్ల ఆ ప్రయత్నమే లేదు. ఇలా వారాలు గందరగోళంగడిచిపోయింది ఒక్కసారి విహారాలోకనం చేసుకుంటే తక్కువ మూడు వేలలు, ఎక్కువ ఆరు వేలలుమించి ఏ గదిలోవుండే యోగ్యత పట్టలేదని తేలింది ఎక్కడో ఒకచోట ఉంటే లోకల్ గానైనా వాపసులు కుదిరి పెరిగేదేమో! అని ఇప్పుడు అనుకుంటున్నాను.

మన విద్యా విధానంలో మార్పులు

(8 వ పేజీ తరువాయి)

కులను ప్రోత్సాహకులను బర్తరఫ్ చేసివుందును. సత్యరమే అంతం కావలసిన దుష్ట విధానమది." రాజేంద్ర ప్రసాదీ, జవహార్ లాల్ నెహ్రూల్ మొదలైన జాతీయ నాయకులందరూ ఈ విద్యావిధానాన్ని ఒకదుష్ట విధానమని అనేక విధాలుగా నిరసించారు.

ఆంగ్ల విద్యా విధానంలో మార్పు లేవాలనే ఆశాంక్షస్వాతంత్ర్యఅవతరణ

(మిగతా 8వ కాలంలో)

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరకాలంలో అమెరికాలో జననాలసంఖ్య అధికమైనది. తత్ఫలితంగా ఉత్పన్నమైన సమస్యలలో ఈ వివరణకి విద్యాసౌకర్యాలు కల్పించడమనేది ప్రధానమైనది. 1963-64 సంవత్సరంలో 5 కోట్ల 15 లక్షల మంది బాలబాలికలు అమెరికాలోని స్కూళ్ళలో చేరినట్టు అధికారప్రకటన వెల్లడిస్తున్నది. ఉత్సాహపూరితులై కొందరు విద్యార్థినులను ఈ చిత్రంలో చూడవచ్చు.

ద్రావిడ భాషపట్ల రష్యన్ ఆసక్తి

సోవియట్ శాస్త్రజ్ఞులు తమిళ, మలయాళ, తెలుగు, కన్నడ భాషలపై చేస్తున్న పరిశోధనలను గురించి ప్రాచీన ఆధునిక ద్రావిడసాహిత్యంపై దేస్తున్న అధ్యయనాన్ని గురించి తమిళవాడు, కేరళ, ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల ప్రజలకు తెలుసు. క్రిందటి సంవత్సరం శరదృతువులో నేను భారతదేశాన్ని సందర్శించినప్పుడు ద్రావిడ భాషా శాస్త్రంలో సోవియట్ మాతన పరిశోధనలను గురించి నన్ను చాలామంది అడిగారు. సోవియట్ యూనియన్‌లో ద్రావిడ భాషా శాస్త్రంపై ఇటీవల రచింపబడిన అత్యంత ముఖ్యమైన గ్రంథాలను గురించి యీ వ్యాసంలో ప్రస్తావిస్తాను.

వాటిలో ఒకటి "వ్యావహారిక తమిళము, దాని మాండలికాలు" అనే పుస్తకం. దానిని యం. ఆండ్రోనోవ్ అనే ప్రముఖ సోవియట్ ద్రావిడ భాషా శాస్త్రజ్ఞుడు వ్రాశాడు. అది అత్యంత అపరిచాయకము. తమిళభాషలో ఇదివరకు తక్కువ కృషి జరిగిన భాగాలను గురించి వ్రాయబడింది. మొత్తం తమిళవాడు అంతటా ప్రస్తుతం మాట్లాడుతున్న భాషా వ్యవహారాన్ని గురించి అధునిక తమిళ భాషా వర్ణనలో చాలా కాలం నుంచి వుదున్న లోటును యీ గ్రంథం తీరుస్తుంది. ఎందుచేతనంటే ఇంతవరకు ప్రకటింపబడిన వ్యాకరణ గ్రంథాలన్నీ, ప్రస్తుతం ఎవరూ మాట్లాడని గ్రాంథిక భాషను మాత్రమే వర్ణిస్తున్నాయి. పైన పేర్కొనబడిన గ్రంథం అధునిక వ్యావహారిక తమిళ భాషను గురించి అధ్యయనం చేసే వారికి కూడా ఉపయోగిస్తుంది.

సిద్ధాంత దృష్ట్యాచూస్తే అది తమిళ భాష యొక్క మూలధారాలను గురించి వివరించడానికి ప్రయత్నించిన ప్రథమ గ్రంథం. అధునిక వ్యావహారిక వ్యత్యాసాన్ని మాండలికాలను అది స్పష్టం చేస్తుంది. కొంతమంది విదేశీ పరిశోధకులు భావిస్తున్నట్టు వ్యావహారిక తమిళ భాష "అసభ్యమైనది" గాని "బూతు" గాని ఎంతమాత్రం కాదని మొట్టమొదటి సారిగా యీ గ్రంథం నొక్కి చెబుతుంది. ఈ గ్రంథంలో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఆ జాతీయ వ్యావహారిక భాష యొక్క ప్రధాన మాండలికాలను గురించి, తిరుచిరవల్లి, తంజావూర్ జిల్లాలలో మాట్లాడబడే భాషను గురించి వివరించడం. ఆ గ్రంథకర్త తమిళవాడులో ఉత్తరప్రాంతాలైన, మద్రాసునగరం, చంగల్పట్టు, ఉత్తర ఆర్కాటు దక్షిణ ఆర్కాటు జిల్లాలలోను, తూర్పు ప్రాంతాలైన తంజావూర్, తిరుచిరవల్లి జిల్లాలలోను, దక్షిణ ప్రాంతాలైన మధుర, తిరువల్వేలి, రామనాథపురం జిల్లాలలోను, పశ్చిమ ప్రాంతాలైన నీలగిరి, కోయంబత్తూరు, సేలం జిల్లాలలోను, సింహళంలోను వుండే మాండలికాలను వేరువేరుగా విడదీసి చూపాడు. తమిళవాడులోని సాంఘిక మాండలికాలను గురించి కూడా ఆ గ్రంథం వివరిస్తుంది. ఆ గ్రంథానికి ఒక అనుబంధం కూడా చేర్చబడింది. దానిలో, తమిళంలో అత్యంత సామాన్యంగా వాడబడే పదాలజాబితా ఇవ్వబడింది. ఆ జాబితాలో అధునిక తమిళ నవలలోను, కథలలోను ఉపయోగింపబడుతున్న మాటలు కూడా వున్నాయి. ఇంతవరకు ప్రచురింపబడిన నిఘంటువులలోను, మద్రాసు విశ్వవిద్యాలయం వారు ప్రచురించిన 7 వంపుటాలఇంగ్లీషు నిఘంటువులలోను లేని పదాలు కూడా ఆ అనుబంధంలో వున్నాయి.

ఎం. ఆండ్రోనోవ్ రచించిన మరో గ్రంథం కూడా కొద్దిరోజుల క్రితమే ప్రచురింపబడింది. ఆ గ్రంథం పేరు "ద్రావిడ భాషలు" దాని వ్రాతప్రతిని చూసే అదృష్టం నాకు కలిగింది. సోవియట్ యూనియన్‌లోని భాషలపైన, విదేశీభాషలపైన జరిగిన పరిశోధనలలో ఇటీవల సాధింపబడిన విజయాలను దృష్టిలో పెట్టుకుని ఆ గ్రంథం రచించబడింది. ఆ గ్రంథంలో ఉపయోగించబడిన సమాచారం. అడుగోసం పరిశీలనలో తెలుగు. కన్నడ భాషలలోనికి వచ్చిన భాషల విషయంలో అంతకు ముందు ప్రచురింపబడిన వ్యాకరణ పుస్తకాలతో దాన్ని చక్కగా పోల్చవచ్చు. ఉదాహరణకు. 1918లో ఆర్. కాల్డ్వెల్ 12 భాషలను, 1946లో జి. బ్లాక్ 16 భాషలను పోల్చిచూపించారు. ఈ గ్రంథంలో యీ వాడు అధ్యయనం చేయబడుతున్న 20 అధునిక ద్రావిడ భాషలకు సంబంధించిన సమాచారం ఉపయోగించబడింది. వాటిలో లిపిలేని భాషలమీద. ఇంతవరకు వివరచ సాహిత్యంలో ప్రస్తావించబడని భాషల మీద యీ రచయిత కేంద్రీకరించాడు. భారతదేశంలోను, ఇతర దేశాలలోను యీ భాషలపై జరుగుతున్న అధ్యయనం యొక్క చరిత్ర సంక్షిప్తంగా ఈ గ్రంథంలో యివ్వబడింది. ముగింపు అధ్యాయంలో ద్రవిడ భాషలకు గల విదేశీ పరివయాలను గురించిన మాతన భావాలు తెలుపబడ్డాయి. ఉదాహరణకు ఇటీవల ప్రకటింపబడిన సిద్ధాంతం అంటే, మాదేశంలోని టర్కీ, యూరల్ ఆల్టాయ్ భాషలతో ద్రవిడ భాషలకు సంబంధాలున్నాయన్న సిద్ధాంతం వివరించబడింది. ఈ సమస్యలో అనకిగల విదేశీ పాఠకులకు అందుబాటులో వుండేటందుకుగాను, "అఖిలభారత భాషలు" అనే శీర్షికతో ప్రచురింపబడే ఇతర గ్రంథాలయ గ్రంథాలలాగనే దీనిని కూడా ఇంగ్లీషులోకి అనువదించి ప్రచురించాలని ప్రకాశకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పై రెండు గ్రంథాలను రచించిన ఎం. ఆండ్రోనోవ్ తమిళవాడులో ఒక సంవత్సర కాలం వుండి, తమిళ భాషలోను, ఇతర ద్రావిడ భాషలలోను తనకున్న పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నాడు. ఆయన మద్రాసీ విశ్వవిద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేటుగా వున్నాడు. మద్రాస్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోను, పరిసర ప్రాంతాలలోను సంచారం చేసి అగ్రహారాలకు కావలసిన వివరాలాన్ని సేకరించాడు

సోవియట్ యూనియన్‌లో ద్రావిడ భాషా శాస్త్ర పరిశోధకులకు, తమిళ భాషతో పరిచయం వున్న పాఠకులకు ఆ భాషను ప్రేమించే వారికి, 1964వ సంవత్సరం ప్రత్యేకించి సమృద్ధికరంగా వుంటుంది. 1918 చివరి భాగంలో అనువదింపబడిన తిరువాళ్వార్ "కురల్" రష్యన్ భాషలోకి అనువదింపబడిన తమిళ సాహిత్యానికి ఎంతో సహాయపడుతుంది. ప్రాచీన తమిళ సాహిత్యానికి ఆ పుస్తకము లోకాయమానము, గర్వకారణము అయినదని అందరికీ తెలుసు. పద్యరూపంలోనున్న మూలానికి గద్యానువాదం అయినప్పటికీ ఆ మహాకవి రచనలో నున్న భావార్థం పూర్తిగా గొని రాబడింది యువక సోవియట్ ద్రావిడ భాషా శాస్త్ర పరిశోధకుడు వైగ్లోవ్ ఆంగ్రహారాలకు సంబంధించిన పనిని చేసిన అనువాదాన్ని కూడా ప్రచురించడానికి మాస్కోలోని సాహిత్య ప్రచురణాలయం ఏర్పాట్లు చేస్తోంది. దాదాపు పై గ్రంథాలతోపాటే, అనేక ప్రాచీన తమిళ ఇతిహాసాలు, "మంత్రించబడిన పక్కలకథ" "పేద బ్రాహ్మణుని కథ" మొదలైన ప్రఖ్యాత తమిళ పుస్తకాలు కూడా రష్యన్ భాషలోకి అనువదింపబడ్డాయి.

తమిళం నుంచి రష్యన్ భాషలోకి అనువదింపబడిన రచనలలో అధునిక తమిళ పద్య రచనకు మూలపురుషుడు 1917 రష్యన్ బోల్షెవిక్ విప్లవాన్ని గురించి "నూతన రష్యా" అనే గేయాన్ని రచించిన తొలి భారతీయ కవులలో ఒకడు అయిన సుబ్రహ్మణ్య భారతి గీతాలు కూడా వున్నాయి ఆయన గీతాలకు చేసిన అనువాదం లెనిన్‌గ్రాడ్‌లో ప్రచురింపబడింది 8 వేల ప్రతులు అమ్ముడు పోయాయి. మాన వతావాది. స్వాతంత్ర్య ప్రియుడు అయిన ఆ భారతీయదేశభక్తుని గీతాలు వెంటనే సోవియట్ పాఠకుల ప్రశంసల పందుకున్నాయి.

ఘనమైన ద్రావిడ సంస్కృతిని గురించి మాదేశంలో జరిగే సంపూర్ణ శాస్త్రీయ పరిశీలన దాని ప్రచారము, భారత సోవియట్ దేశాల ప్రజల మధ్య హృదయపూర్వకమైన మైత్రి, పరస్పర సహకారము ఇంకా ఎక్కువ పెంపొందడానికి, సంఘటితమవడానికి తోడ్పడుతుంది.

చైనాలో ప్రజలనరకయాతనలు

(8వ పేజీ తరువాయి)

లైతు కమ్యూన్‌లో గ్లాసులు, పళ్లాలు కడిగే శిక్ష విధించారు. ఆ తరువాత ఆమె ఏమైందో తెలియలేదు. ఆమెతో నాకు మంచి పరిచయం వుంది. చైనా రచయిత సుంగు చింగు-లింగుకు శాంతి బహుమానాన్ని అందచేయడానికి కన్నేసేనూ, ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ చైనాకు వెళ్ళినప్పుడు మమ్ములను ఆహ్వానించడానికి ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఏర్పాటు చేసిన కమిటీకి ఆమె నాయకత్వం వహించింది. సంగులింగును ఎందుకు శిక్షించారు? పౌరిక సంవత్సరాల క్రితం చియాంగు-కై-షేక్ ముఠాకు చెందిన ఒకనితో ఆమెకు ప్రేమ వ్యవహారం వుందని అన్నారు. అది నిజమే. కాని ఆ తరువాత విప్లవ పోరాటంలో ఆ రచయిత్రి ఒక శుభాన తుపాకిని, మరో శుభాన చంటిబిడ్డను వేసుకుని కాళ్ళకు చెప్పులైనా లేకుండా హోనాన్ నుంచి యాంకింగు వరకూ చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రజా సైనికుల దళంతో వడి వడిచి వెళ్లిన సంగతిని వారు ప్రస్తావించడం లేదు.

తరువాత, ఉత్తమ చైనా కవిమైన అయ్‌చింగు ఏమైనట్టు? అతనికి ఫ్రెంచి భాష తెలుసును కనుకమితవాద భావాలున్నాయని అతనిపై నేరారోపణ చేయబడింది. ఆ కారణం చేత అతన్ని గోబీ ఎడారిలోకి పంపించారు. అతడు మారు పేరుతో గేయాలు రచించడానికాడు మరోలా చెప్పాలంటే చైతికంగా అతనిని అణచి వేశారు.

ఈ సంఘటనలు మా హృదయాలను గాయ పరుస్తున్నాయి. మేము యీ విచ్ఛిన్నకారులను బట్టబయలు చేయడానికి అదే కారణం. చైనా వారి విప్లవకారానికి, కౌటిల్యానికి మేధావులు ప్రజలు గురి కాకుండా జాపాడడానికి మేమిలా చేయవలసి వస్తోంది. కపట వర్తనలో విరికంటె శత్రువులే మేలని విస్తోంది.

"మేము సోవియట్ యూనియన్ పక్షాన్నే వున్నాము. అదేశం సాధిస్తున్న విజయాలు అభివృద్ధి. వారికి గల శక్తి, స్వాతంత్ర్య ప్రేమ, కాఠిన్యత ఇవన్నీ కూడ అన్ని దేశాల ప్రజా ఉద్యమాలకు అనంతమైన శక్తినిస్తాయి" అన్నాను.

మా లాటిన్ అమెరికా ఖండానికి చైనాకు మధ్య పెద్ద సముద్రం వుంది. ప్రయాణ బాధలూ అభివృద్ధి అవుదున్న వేగాన్ని చూసి పెంపొందుతూన్న సమిష్టి కాపాలను చూసి యీ దూరం తగ్గిపోతుందని మేము తరచుఅనుకుంటూ వుండేవారం.

కానీ అది మాత్రం జరగలేదు.

ప్రతిదినం నేనూ, నాతో పాటు వేలకొలదీ చలిపాటులు ఒకే విషయాన్ని గురించి శీనేక లేఖలను, కరపత్రాలను, రకరకాల రిపోర్టులను పోస్టు ద్వారా అందుకుంటున్నాం. వందలాది వస్తువులు యీ కూర్పరమైన, అబద్ధాల చుట్టలైన ఉద్దేశపూర్వకమైన ప్రచురణలను ప్రచరిస్తున్నాయి. చైనా వాయుకులు పొరపాటు పడడం లేదని చెప్పేటందుకే అవన్నీ ప్రచురింపబడుతున్నాయి.

రాత్రింబగళ్లు విధిరామం లేకుండా వచ్చిపడే యీ ప్రచురణలకు వ్యక్తి రేకంగానే నేను మాట్లాడాను ఇదే చిలీలోని చైనా ప్రజా రిపబ్లిక్ పత్రక ప్రతినిధికి అంత ఆగ్రహం కలిగించింది.

ప్రాణ రక్షణకై రక్తదానం

రక్తదానం చెయ్యండి అనే నినాదాలు వాపన పోస్టర్లు ఎక్కడ బడితే అక్కడ మీకు కనిపించేఉంటాయి. రక్తం దానం చెయ్యవలసినదని బోడుమా పెద్దలు సేసిన విజ్ఞప్తులు మీరు వినే వుంటారు రక్తం దానం చెయ్యడమంటే ఏమిటి? ఎవరి కోసరం ఎందుకు ఎవరు ఈ దానం చెయ్యాలి? అన్న విషయాలు తెలుసుకోవలసినవే.

రక్తం శరీరం అంతటా నిరంతరంగా ప్రవహిస్తూ ఉంటుంది. రక్తంలో రంగు లేని శుద్ధమైన ద్రవపదార్థాన్ని ప్లాస్మా అంటారు. రక్తంలో ఉండే కణాలలో ఎక్కువ భాగం ఎఱ్ఱని జీవకణాలు తక్కువ సంఖ్యలో ఉండేవి తెల్లకణాలు ఎఱ్ఱ కణాల మూలంగానే రక్తానికి అరుణవర్ణం వచ్చింది. మనం తినే ఆహారం జీర్ణమై రక్తంలో కలిసేరక్తం అభివృద్ధి కావడానికి దోహదం కల్పిస్తుంది. ప్లాస్మాలో మంచి కృత్తులు కొవ్వు, ఖనిజ లవణాలు. కార్బోహ

దగాపడిన జీవితపథి

కథ: కథారసిక

పారిపోక ఎదురుపోల్చ ధైర్యం నీ కొడుక్కి ఉందమ్మా! అందుకు నీ అండ దండలూ, ప్రోత్సాహమూ లేకపోతే రవీ రజనీ, నీ రాజా నిలువ నీడలేక, అడుక్కుని జీవించలేక కృశించి నీరసించి జీవితాలకి విలువ లేకుండానే పసుపు ర్యాన్ని చవి చూడకుండానే కళ్ళు మూస్తారమ్మా!....

'రాజూ!' జల జలరాలే కనీళ్ళతో ముగ్ధురనీ కౌగలించుకొంది. 'అంత మాటనకు రాజూ'....అవును నీకోసం మీ అభివృద్ధికోసం తల్లిగా, విధిగా నేను బ్రతకాలి. రాజూ! నీ దైన్యాన్ని చూసి అవందిస్తున్నాను....బ్రతుకుతాను' అమ్మ కంఠం గద్గదికంగా పలికింది రాజు చెవులు అతి ప్రేమగా మిరిది జారిన. కారిన కన్నీటిని చీర చెంగుతో మెత్తగా తుడిచింది....అప్పరర్శనూ, మార్దు ర్యాన్ని రాజు ఎన్నడూ మరువలేదు.

అందుకు కృతజ్ఞుడై, మాటకు బద్ధుడై స్కూల్ ఫైనల్ ఫస్టుక్లాసులో పాసయినా స్వస్తిచెప్పి. ఇంకా చదవాలన్న ఆసక్తిని చంపుకొని నిర్యాణాత్మకమైన కృషిని ఆచరణలో చూపించాడు. రాజు వెలవెలలాడి ఆరిపోయే అగ్నిహోత్రోత్తి రాజు కష్టస్వేదతైలంతో కళకళలాడింది.

ఈవాడు రాజుకు ప్రతిఫలంగా కృతజ్ఞతగానీ, సానుభూతిగానీ అమ్మనుండి లభించనైనా లేదు.

'రవి చిన్నవాడు. చిన్నపుదేహంద్రిని కోల్పోయినవాడు. వాడిముద్దు ముచ్చటలు ఈవాడు పేనైనా తీర్చగూడదా' అంటుంది అమ్మ

పిచ్చితల్లి! రాజుకు మాత్రం రవి మీద తక్కువ ప్రేమా? వాడిమీద ఎన్ని కలలుకని, ఆశాసౌధాలు నిర్మించుకోలేదు?

రవి ప్రాణిక ప్రతి చిన్న విషయాన్ని నమ్మింది అమ్మ. తను చిన్న వాణ్ణి! రాగాను రక్తిఆరదు దాన్ని అందంగా ముద్దుగా 'లక్ష్మి' అని పిలుచుకొనే వాడు

నవరాత్రి 'లక్ష్మి'ని నిద్రయిగా, నిర్గాంభీర్యంగా అమ్మ అమ్మేసింది చిన్న పిల్లలాలా రోజుల తరబడి బాధపడుతూ మంటూ పడిపోయాడు రాజు. ఇన్నిరోజులు రాజు కన్నీటి ముత్యాలతో తడిసి, ముత్యాల ధాన్యరాశులను క్రుమ్మరించింది భూదేవి రాజు కన్నీళ్ళలో ఆవాడు ఎవలేని బలువ.. కాని అది మనలేక పోయింది.

వాన్ను పోయేవాటికి రాజుకు పదేనిమిషాలు తమ్ముడు రవిని తెల్లలు రజనిని రెండు రేకులా కౌగిలించుకొని వాన్నతో పాటు తాను మరణించేందుకు సిద్ధపడ్డ అమ్మను అశ్రు ప్రవాహంతోనే ఆపాడు.

'అమ్మా! నేను నీ పెద్ద కొడుకని బ్రతికే ఉన్నాను. జీవితంలోని కష్టాలకు

కథారసిక

ఎన్ని కష్టాలుపడ్డువాడో ఒంటరిగా, ఎలా కూలుతున్నాడో ఎలా నిద్రపోతాడో వాడో' అని అస్తమానం వాడి ముచ్చటే, వాడి సంగతే, ఎదురుగా కళ్ళువంచి, బండబారి చేసే రాజుమీద ఒక్క పొసుభూతి మాత్రైనా విరిలేదు అందుకు రాజు ఎన్నడూ బాధపడలేదు అందుకు కారణం ఆ నాడు తల్లి ప్రేమలోకన్న 'లక్ష్మి' ప్రేమలోనే ఎక్కువ ధైర్యం కాతి లభించటం.

ఆ 'లక్ష్మి' దూరమైనవాడు తన నుండి విడిపోయినవాడు కన్నీరు గార్చకుండా ఉండలేక పోయాడు. వల్లి తప్పి దానికి చింతించాడు మానసికంగా బాధపడ్డాడు తట్టుకోనంతగా గాయపడ్డాడు

'తిమ్మరిసైకి రావల్సినవాడనీ ఉన్న 'మాగాడి' భూమంతా వాడికి, 'మెట్ట' భూమి తనకూ ఇచ్చి, వామకి మామిడి తోటను తానుంచుకొంది రజని పెళ్ళి భారంకూడా రాజుమీదే వేసింది; అయినా రాజు అమ్మను ఎన్నడూ అపార్థం చేసుకోలేదు. కాని 'రాజు' మండి 'లక్ష్మి' పేరుచేసినాడు కళ్ళల్లోనీళ్ళు సుళ్ళు తిరాయి తన మెట్టకు రాజు తన పేరే ఇచ్చాడు ఈ రాజుకూ. ఆ రాజుకూ, ఆ ఇంటికి 'లక్ష్మి' ఆ రవ ప్రాణం.

'లక్ష్మి'ని అమ్మేసినాటి నుండి అదాయం తగ్గింది. 'రాజు' ఎర్రగా ఎండి తాను పనిచేయనని వెలావెలా పోయింది. మరి 'లక్ష్మి'కి తన కూ సంబంధం తగిపోయిందిగా:

* * *

వాన్న పోయేవాటికి ఫోర్టు పారం చదివే పన్నెండేళ్ళ రవి ఎంత మారిపోయాడు?....ఎంత పెద్దవాడయ్యాడు పాలేరు రంగని కూతురు డాక్టరు వనయం లేక మరణి చిన్నాడు తడికళ్ళతో రవిని పిలిచి 'రవీ! నీవు పెద్ద డాక్టరవ్వాలి చూడూ రంగన్న కూతురు వైద్య సహాయంలేక ఎలా పోయిందో' నీవు డాక్టరు చదివి అంగాగ్నిప్రతికిస్తావ్ కదూ! బుద్ధిగా చదువుకోవాలి తెలుసా! అన్నాడు.

'తప్పకుండా చదువుతానన్నయ్యా! కాని పట్నంవెళ్ళి చదివే తాహతు మనకుందా, అంత డబ్బు ఎక్కడ్నుంచి తెగలం?' అడిగాడు రవి వాడి చిట్టి బుర్రలో భవిష్యత్తునిగూర్చిన ఎంత పెద్ద ఆలోచన?

'రవీ! ఇదుచూడు నీ అన్నయ్య రాజు శరీరంలో రక్తం మిగిలే ఉంది. నీ చదువుకోసం ఎన్నికష్టాలైనా పడగలడు డబ్బు సహాయం కాకుండా నీ కెందుకు' నీవు నిశ్చితంగా చదువుతో?' అన్నాడు రాజు....రాజు కన్నీళ్ళని చూపో ఏమో వాడికి కన్నీరు వచ్చింది. కుదుపుకుంటు అమ్మ దగ్గరికి పరుగుతాడు.

స్కూల్ ఫైనల్ కాగానే పట్నం వెళ్ళాడు రవి కాలేజీ చదువులకని మొదటి రోజుల్లో రాజు రవిప్రాణికంత డబ్బు పంపేవాడు పంపే ఎక్కడి తడవా 'డాక్టరు రవిని' తలచుకొనేవాడు

రాజుది అతి సున్నిత హృదయం, ఎంత చిన్న బాధకైనా కళ్ళల్లో గిర్రున తిరుగుతాయి నీళ్ళు ఎవరికి ఏ తత్రం వ్యధ కల్గినా తాను క్రుంగిపోతాడు అందుకే రవి ఎక్కడ బాధపడిపోతాడో అనిఅదనంగాడబ్బుపంపేవాడు. కాని.

చీల ఊడిన చక్రం. కళ్ళెం తెగిన గురం కట్టుతెగిన రవి జీవి ప్రవాహం లా మారిపోయింది తం ఊహించని విధంగా కాలం పరిభ్రమించింది ఆశించని విభ్రమను కల్గించే పరివర్తనను తెచ్చింది రవి హోటళ్ళకు, సినిమాలకూ తిరుగుతున్నాడనీ, సిగరెట్లు త్రాగడం పేకాట ఆడటం నేర్చుకున్నాడని తెలిసినవాడు రాజు ఆశాశ్వాసలు ఆగిపోయాయి కోరికలకు నీళ్ళు వదులుకోవాల్సిందనే అన్పించింది రాజుకు.

రవికి ఎంతో మెత్తగా బుద్ధిచెపుతూ ఉత్తరం వ్రాశాడు తన కష్టానికి ఫలితం ఆ కళంకం కాగూడదని అన్ని విధాలుగా వ్రాశాడు.

చీల ఊడిన చక్రం మొదటో రివ్వున పరుగెత్తి పగుంటలోనో పడుతుంది దాని గమనం ఆగిపోతుంది దానికటు తదువరి అస్తిత్వం లేదు.... దాని ఉనికితో ఎవరికీ సంబంధంలేదు.... విలువ లేదు మన కుటుంబ రథానికి రెండవ చక్రంనీవు ఈవిధంగా మారిపోయి పారిపోయిఅందరికీఅవ్యాయాన్నీ అరిష్టాన్ని కల్గించకు రవీ!

కళ్ళెం తెంపుకున్న గుర్రానికి ఏమీ తెలీదు. అతుడాన దానికి పారిపోవాలనే ఉంటుంది. తరువాత తిండిదొరక్క

ముదిగొండ సాలగ్రాం

నిలువ నీడ పోతుంది. ప్రేమతో చూసే యజమానికాక ఏ క్రూరుడో దాన్ని పట్టుకొని బాదుతూ బాధిస్తు కష్టం చేయిస్తాడు! ఆ నాడు చింతిస్తే అది చేయగల్గిందేమి మిగలదు.

కట్టను దాటుకున్నంతసేపే ప్రవాహానికి నీరు నిండుగా ఉంటుంది. అది దాటినవాడు కొండలు గుట్టలు, మిట్టలు దుముకుతూ పోవాలి. గమ్యం తెలీని గమనం! పథంలేని పయనం!.... ఏ ఎడారో వస్తుంది ఇంకిపోతుంది! అపుడు దానికి ప్రవాహమనే పేరే ఉండదు. శాశ్వతంగా మాయమవుతుంది.

నీ జీవితమీవాడు అలాగే ఉంది మాకోసం కాకపోయినా కోసం నీవైనా మంచివాడివి కావాలి రవీ!'

అని ఎన్నో విధాలుగా ఉత్తరాలు వ్రాశాడురాజు. గాలికెగిరిన కాగితాలే అయ్యాయి అని.

పరిక్షలయిన తరువాత ఎన్నో ఉత్తరాలకి ఇంటికివచ్చి నాలుగురోజులుండి వెళ్ళిపోయాడు. రాజు తనకు తోచిన సలహాలు, తెలిసినజీవించాల్సిన విధాలూ భయపడ్డూనే చెప్పాడు.

'నాకు నీకంటే ఎక్కువ తెలుసు. అనుభవిస్తున్నదినేను, నీవు చెప్పాల్సిన అవసరంలేదు. అన్నది రవి జవాబు.

రాజు మనస్సుచివుక్కుమంది. వాడికి లోకువే అయ్యాడు తాను, వాడికేం పాపం చేశాను నేను, ప్రేమగా మాట్లాడ్డంకాకపోయినాకనీస గౌరవమైనయివ్వలేదే! పోనీ ఈనాడు కాకపోయినా పైనా తెల్సుకుంటాడు, కాని వాడు బాగుపడాలి. కష్టపడి చదివి డాక్టరవ్వాలి.' ఇది రాజు వేదన, ఆశయమూ. అశా అదేరెప్పుడు రవికి

'వెధవ [illegible] బు నీకే దొరకదు [illegible] ప్రయూనివర్శిటీ కోర్సు మెంమెటిక్సుతో చదివి ఇంజనీరింగు చదువుతాను' రవి నిర్లక్ష్యంగా జవాబిచ్చాడు.

కట్టుకున్న కలలమేడ గోడలు దబదబా కూలాయి రాజు గుండెల్లో. కాని పువాది కదలనందుకు ఊరడిల్లాడు.... మరువటి సంవత్సరమే అదీ జరిగింది. రవి పాసయ్యాడుకాని క్లాసు రాలేదు సీటు దొరకలేదు డొనేషన్ కట్టి చదువుతానని పట్టుబట్టాడు అందుకే పొలం అమ్మాల్సి వచ్చింది. ఇది అవసరమనీ, రవి ఇంజనీరింగులో చివరిదాగా వెగ్గుకు రాలేడనీ రాజు ఊహించుకున్నాడు. కాని అమ్మ ఊర్కో లేదు. పొలంఅమ్మడం జరిగింది. రవి ఇంటికి వచ్చి డబ్బు తీసుకుపోతున్నాడు, చివరి సారిగా చెప్పాలనుకున్నాడు రాజు 'రవి! నీవు ప్యాసుకాలేవు నాకు తెల్సు అనవసరఖర్చు అవ. బి ఏ నో చదివితే బాగుంటుంది, మామాట వినరా!' అని.

రవికి మెత్తనిహృదయాల్నిగుర్తించకుండానే, పెళుసుగా మాట్లాడం అలవాటయింది 'నా అభివృద్ధి'అడ్డుకాలు పెట్టకు అడ్డు పుల్ల వెయ్యకు నా భాగం నేనే మైనా చేసుకుంటాను నీ కెందుకు!?'

రాజుకు కోపం ముంచుకొచ్చింది. 'నీకి భాగం మిగిల్చింది బాకాయిష్టం బిచ్చమెత్తకుండా వచ్చని జీవితాన్నిచ్చింది నేనురా; అర్హుడిని వారికే అధికారం. ఆ డబ్బువాది చెమటోడ్చి శ్రమించి సంపాదించిన డబ్బు ఈ విధంగా దుర్వినియోగం కావటం నేను సహించను.

ఇలాతే!' డబ్బు లాక్కున్నాడు.

'మర్యాదగా ఇచ్చెయ్' రవి బెదరించాడు.

రాజు కోపం పట్టలేక బండబారికండ దేలిన నేతితో రవి నన్నని తెల తెంప మీద 'ఫెడీల్' మని చరిచాడు. రవి ఉరోషంతో రాజు బాకీ తీర్చేశాడు!

రాజు ఆ మే పరిలింది!

[illegible] డబ్బుకోసం రాజు నిశ్చేష్టుడై [illegible] వాణ్ణి [illegible] రాజుచేయి [illegible] విలా చేస్తా [illegible] వాదురా!' [illegible] ఒక్కటే [illegible] రవిని కొట్టి [illegible] కాయలుగా [illegible] ఎంతగాయపరిచి పోయింది [illegible]

అయినా [illegible] కుడు. నా [illegible] వాన్నో మ [illegible] నీదే దయా [illegible] యం ప్రా [illegible] పోయింది.

దానితో [illegible] ఇంచుమించు [illegible]

రాజు [illegible] లత్యమ [illegible] లేని నా [illegible] [illegible]

[illegible] రాలిన [illegible] కన్పిస్తో [illegible] పరిణతి [illegible] చింది [illegible] రిపై [illegible] బడింది. [illegible]

రాజు [illegible] మని [illegible] కర్తవ్యా [illegible] కొన్నా [illegible] నిర్వ్యం [illegible] అన పా [illegible] ప్రతిఫల [illegible] నిష్ఫలవై [illegible] పేలు [illegible] లుగా [illegible] టలో, [illegible] తలవంచు [illegible]

రజని [illegible] మాత్రమే [illegible] చదువు [illegible] తెస్తుంద [illegible] పోలేదు. [illegible] కాగానే [illegible] చేసేశాడ [illegible] లెక్కెరక [illegible] అర్థం [illegible] మనిషి. [illegible] కావురం [illegible] గడిచింది [illegible] కోవాలి [illegible] పుట్టింది. [illegible] కాపాడ [illegible] నట్లు చిన్న [illegible] అన్నిటికీ [illegible] రాజుకు [illegible] ర్యంతో [illegible] జూళ్ళ [illegible] రజని [illegible] చదకపో [illegible] కాకుంది [illegible] తండ్రి త [illegible] జీవితంలో [illegible] నామాట [illegible] మనకు [illegible] తవు చ [illegible] న్నావు. [illegible] రాజు [illegible] మూ [illegible] దేస్తాయి? [illegible] పరదా [illegible] స్తుంది [illegible] ఒప్పించా [illegible] తరువాత [illegible] లేకపోయ [illegible] 'మీ [illegible] తోంది... [illegible] ....క్ల [illegible] తోంది.... [illegible] ....క [illegible] అయింది. [illegible] ....ద [illegible] కుంది.... [illegible] ....వ [illegible] మూలవా [illegible] జీవితాన్ని [illegible] కుండానే [illegible] రజని వి [illegible] వేయలేని [illegible] తయారం [illegible] గలవా ?' [illegible]

రాజు [illegible] చుక్కెదు [illegible] కోలేదు [illegible] లేక పోం [illegible] ఈ లోకం [illegible] ....ర [illegible] 'భగవ [illegible] మనకుంటే [illegible] అని దీవం [illegible] ఆ నిశ్చల [illegible] వల్ల ఎన్ని [illegible] ఊర్కొన్నా [illegible] బడ్డా ఎది [illegible] సింది... లో [illegible] అయిన [illegible] చూసట్లు [illegible] పాపాయి [illegible] యిన రజని [illegible] ఉపించగల [illegible] పోయాడు [illegible] గుండెలో [illegible]

గతిలో "సుమంగళి" వానికి సన్నాహాలు

క్ వారి "సుమం
మొదటివారం
పాటు చేయ
గోవిందరాజన్,
సర్వసన్నాహాలు
శ్వరరావు ఈ
కొంటారు. ఈ
ది రిళ్లయినా
శ్రతలను కుటు
రోగిపితలపు
రశారు
నివాస్,
ఘంటసాల,
గార్డవుతాయి
పు. సావిత్రి
వరలక్ష్మి
స్తున్నారు
గ్యా రావు
ఆ ఆశేయ,
కెమెరా పి. ఎల్. రాయ్, కళ జి.
సుబ్బారావు, కూర్పు టి. కృష్ణ నిర్
హిస్తున్నారు. స్టూడియో సారథి.

తెలుగులో "కర్ణగం"

తమిళ దేశంలో విజయవంతంగా నడుస్తున్న తమిళం చిత్రం "కర్ణగం" ఇప్పుడు తెలుగులో కూడా నిర్మించబడుతోంది. తెలుగు చిత్రాన్ని విజయ ఫిల్మ్ మువీస్ వారునిర్మిస్తున్నారు. ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహిస్తున్నారు. భానుమతి మొదటిసారిగా ఆదుర్తి దర్శకత్వంలో ఈ చిత్రంలో ఒక పాత్రను నిర్వహిస్తున్నారు. ఈమెకు మూడు, నాలుగు పాటలు కూడా వుంటాయి ఈ వెలాఖరుకు ఒకపాట రికార్డు చేయబడుతుంది. ఇందులో నటిస్తున్న ఇతర నటీనటులు: ఎన్. టి. రామారావు. ఎస్ వి. రంగారావు జమున రమణారెడ్డి, గీతాంజలి రామకృష్ణ, బాగభూషణం, బాగయ్య. సంగీతం కె వి మహదేవన్ సమకూర్చుతున్నారు పాటలను ఆరుద్ర వ్రాశారు సము దాల జూనియర్ వ్రాస్తున్నారు ఛాయా గ్రహణం ఎం. కె రాజు. ఎస్ కృష్ణారావు కళను నిర్వహిస్తున్నారు. వి. శిట్, ఎ రామిరెడ్డి ఈ చిత్రానికి నిర్మాతలు

* * *

"బభ్రువాహన"

శ్రీ సేషల్ ఆర్ట్ పిక్చర్ వారు నిర్మిస్తున్న "బభ్రువాహన" చిత్రం వచ్చే వెలలో విడుదలవుతుందని తెలుస్తోంది పి ఆగస్టోహనరావునిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎన్ టి రామారావు, శాంతారావు. చలం రేలంగి ముక్కామల నాగర, పేకేటి, సీతారాం ఎస్ వరలక్ష్మి రాజసులోచన. ఎల్ విజయలక్ష్మి మొదలైనవారు నటిస్తున్నారు దర్శకత్వం సముద్రాల రాఘవాచార్య నిర్వహిస్తున్నారు. కమల్ ఘోష్ ఛాయాగ్రహణం. సంగీతం పామర్తి సమకూర్చుతున్నారు.

* * *

"సతీసావిత్రి"

బి. ఆర్. బ్రాడక్షన్స్ వారు నిర్మిస్తున్న "సతీసావిత్రి" చిత్రంలో నటించడానికి ఇప్పుడు హెలెన్‌ను కూడా తీసుకున్నారు. అంజలీదేవి, మహిపాల్ ముఖ్య పాత్రలను నిర్వహిస్తున్నారు. శాంతిలాల్ సోనీ దర్శకత్వంలో బి. ఆర్. ఎంటర్‌ప్రైజెస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం సమకూర్చుతున్నారు. భరత్ వ్యాస్ పాటలను వ్రాశారు.

బిర్జూ ఉస్తాద్‌లో
విజయచౌధరి

"చిత్రలేఖ"

పద్మపిక్చర్స్ వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "చిత్రలేఖ" చిత్రం షూటింగు చురుకుగా సాగుతోంది. రంజిత్ స్టూడియోస్‌లో ఈమధ్య మీనాకుమారి, ప్రదీప్‌కుమార్‌లతో ఒక యుగళగీతాన్ని దర్శకుడు శేఖర్ శర్మ చిత్రీకరించారు. ప్రీతిబాల, నీతా, శోభా పాల్గొన్న ఒక నృత్యం కూడా చిత్రీకరించారు ఇందులో అశోక్‌కుమార్ కథానాయకుడు. ఎ. కె. నడియాడ్‌వాలా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రోషన్ సంగీతం సమకూర్చుతున్నారు. సాహిర్ పాటలను వ్రాశారు.

* * *

"ఛోటె ఆద్మి"

దర్శకుడు పి. పి. దీక్షిత్ "ఛోటె ఆద్మీ" అనే చిత్రాన్ని నిర్మించడానికి సర్వ సన్నాహాలు పూర్తి చేశారు ఇందులో అశోక్‌కుమార్, షేక్ ముఖ్తార్, చిత్ర, అనూప్ కుమార్, సాహిరా, రవికాంత్, మదన్‌పురి ప్రతిమాదేవి, మోహన్‌చోటి సుందరి మొదలైనవారు నటిస్తారు శైలేంద్ర వ్రాసిన పాటలకు సలిల్ చౌధరి సంగీతం సమకూర్చుతారు.



ఛాయాచిత్ర వారి కొత్త చిత్రం

ఛాయాచిత్ర వారి క్రొత్త చిత్రం ఇప్పటికి 10 రీళ్ళకు పైగా తయారయింది ఈ మధ్య 21 రోజుల షూటింగులో ఒక భారీ సెట్టుమీద వకాశ సన్నివేశాన్ని దర్శకుడు ప్రత్యగాత్మ చిత్రీకరించారు.

ఈ చిత్రంలో ఎన్ టి రామారావు జగ్గయ్య, జమున, గుమ్మడి పద్మనాభం హేమలత. గీతాంజలి రాజబాబు మిక్కిలినేని బాలయ్య నటిస్తున్నారు. సంభాషణలను. కథను, పి వి సెట్టి వ్రాయగా. పాటలను కొసరాజు, శ్రీ శ్రీ, దాశరథి నారాయణరెడ్డి వ్రాశారు సంగీతం రాజేశ్వరరావు టి చలపతిరావు సమకూరుస్తున్నారు. ఛాయాగ్రాహకుడు యం కె రాజు, కళ యస్ కృష్ణారావు, కె. సుబ్బరాజు టి చలపతిరావు ఈ చిత్రానికి నిర్మాతలు.

నగరంలో కొత్త స్టూడియో శంకుస్థాపనోత్సవం

హైదరాబాద్‌లో రెండవ ఫిలిం స్టూడియో సదరన్ మువిటోన్ మొదటి షూటింగు ఫ్లోరుకు క్రిందటి బుధవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన మహోత్సవం చేశారు.

ఆ సందర్భంలో మాట్లాడుతూ మానవుడికి కావలసింది ఒక్కతిండి, బట్ట మాత్రమేకాదు. మనస్సుకు, మెదడుకు తృప్తి కూడా కావాలి. ఇవి వినోదం ద్వారా చేకూరుతాయి. చలనచిత్రాలు వినోదానికేగాక విజ్ఞానానికి కూడా సాధనాలు అని వ్రజలు నన్నిహితులు కావడానికి తోడ్పడుతాయి. అని అన్నారు.

హైదరాబాద్ నగరం అత్యంత రమణీయంగా వుంటుంది. మంచి వాతావరణం వుంది. వివిధ సంస్కృతులకు నిలయంగా విరాజిల్లుతోంది. ఈ నగరంలో ఈ మాదిరి ఫిలిం స్టూడియో అవతరించడంచాలా ముదావహం. వీరు ఫిలిం రంగం సాధిస్తున్న సాంకేతిక అభివృద్ధిని సద్వినియోగ పర్చుకుంటు, నూతన నటీనటులకు అవకాశాలు కల్పించి విద్యాత్మకమైన చిత్రాలు నిర్మించి ప్రజలలో సాన్నిహిత్యం పెంపొందిస్తారని ఆశిస్తున్నాను. అని ముఖ్యమంత్రి అన్నారు.

"హైదరాబాద్‌లో ఏముంది చూడటానికి" అని ఎవరూ అనకుండా, నగరానికి ఒక ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించడం కోసం ఫిలిం పరిశ్రమను ఇక్కడ అభివృద్ధి చేస్తే బాగుంటుందని నేను ఆర్థిక మంత్రిగా వున్నప్పుడు అభిప్రాయపడ్డాను. అప్పటి ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చలు జరిపాక వారు సుముఖులని తేలింది. ఆ ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం పరిశ్రమకు కొన్ని సహాయ పథకాలను రూపొందించింది. ప్రభుత్వం వాటిని తప్పకుండా అమలు జరిపి తీరుతుంది. సాంకేతికంగాగాని, వైజ్ఞానికంగాగాని మని తెలుగు చిత్రాలు ఇతర చిత్రాలలో ఏ మాత్రం తీసిపోవు. హిందీ చిత్రాలలో నూతన నటీనటులకు [illegible] మన చిత్రాలు కూడా కొత్త ముఖాలను పరిచయం చేసి, మంచి కథా వస్తువుగల చిత్రాలను నిర్మించి, ప్రభుత్వం ఇచ్చే సహాయాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రంలో ఫిలిం పరిశ్రమను అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను" అని అన్నారు.

సదరన్ మువిటోన్ అధినేతలు శ్రీ ముసల్ రెడ్డి. వారి సోదరులు ఈ స్టూడియోను నిర్మించడానికి ముందంజ వేసినందుకు వారిని ముఖ్యమంత్రి అభినందించి సంస్థ పురోగమించాలని ఆశీర్వదించారు.

అంతకుముందు ముఖ్యమంత్రికి అభ్యోదితులకు స్వాగతం చెప్పుతూ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ జి ఎస్. మేల్కోటే, జహనుమా అంటే భూతల స్వర్గమని దానిని అతరాలా రూపు చేయడానికి స్టూడియోను ఆ ప్రదేశంలో నెలకొల్పడానికి పూనుకున్నామని అన్నారు. ఈ స్టూడియోలో వివిధ భాషా చిత్రాలు నిర్మించుకోడానికి అవకాశాలు కల్పించబడుతాయి అత్యంత ఆధునికమైన లేబరేటరీ కూడా ఏర్పాటు చేయబడుతుందని ఆయన అన్నారు.

ఫంక్ నూనూ స్క్వేర్‌కు సమీపంలో ఇరువది మూడు ఎకరాల స్థలంలో నిర్మించబడుతున్న ఈ కొత్త ఫిలిం స్టూడియో పనే దసరా నాటికి పూర్తి చేయగలని నిర్వాహకులు అనుకుంటున్నారు.

ఈ ఉత్సవానికి రాష్ట్ర సమాచార శాస్త్రి శాఖా మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి శ్రీ తిమ్మారెడ్డి, పారథీ అధినేత శ్రీ పి.వి ఆర్. ప్రసాద్, నగరంలో వున్న డిస్ట్రిబ్యూటర్స్ సంస్థల అధినేతలు, థియేటర్ యజమాన్లు తదితరులు పురప్రముఖులు పాల్గొన్నారు కార్యక్రమం తర్వాత అహ్వానితులకు అల్పాహార విందు జరిగింది.

"డాక్టర్ చక్రవర్తి"లో జగ్గయ్య, సావిత్రి

"తండ్రికోసం అన్వేషణ"

హృదయాన్ని కదిపివేసే రష్యన్ చిత్రం

స్కోవియట్ దేశపు టైలోరస్ స్టూడియోవారు తీసిన ఒక చారిత్రక కథ ఉద్భవించింది. మైత్రి, మానవత్వం, ప్రేమల కథ యిది ఆర్మన్ ఫాసిస్టులకు వ్యతిరేకంగా దేశభక్తి ప్రపూరిత యుద్ధంలో సోవియట్ వ్రజలు జరిపిన వీరోచిత చర్యల కథ

కాలియుతంగా, ఆ పందంతో జీవిస్తున్న ఒక సోవియట్ నగర వ్రజలపైన జర్మన్ ఫాసిస్టులు తెచ్చి పెట్టిన ద్వితీయ ప్రపంచ సంగ్రామ చ్చాయలు పడి అమాయకులైన అనేకమంది స్త్రీ, పురుషులు, బాలికలు హతమారిపోతారు. శత్రువులచేత నగరం నేలమట్టం చేయబడుతుంది చనిపోయిన తల్లిని పట్టుకొని కన్నీరు కారుస్తూ ఐదు సంవత్సరాల బాలిక లెహా వుంటుంది.

ఒక ముసలివాడు యేడుస్తున్న లెహామచూచి ఆమెను తన యింటికి తీసుకువెళతాడు. పూర్వం అడవిశాపలా చారుగా పనిచేసిన ఆ ముసలివాడు యిప్పుడు దట్టమైన అడవిలో మనుమడు యాంశాతోవుంటున్నాడు. యాంశా లెహాలు స్నేహితులయ్యారు. యాంశా పెంపుడుకుక్క వాళ్ళకు తోడు.

వాజీలు సోవియట్ వ్రజలతో జరుపుతున్న పోరాటాల్లో ఓడిపోతున్నారు టైలోరస్టన్ గెరిల్లాలు వ్రతిచోట చురుకుగా పనిచేస్తున్నారు. జాడ్ వజాన్ వారికి నాయకుడు. అతనిని పట్టుకొంటే వేలకొద్దీ మార్కులు బహుమతి యిస్తామని వాజీలు ప్రకటించారు. కాని దేశద్రోహులు యెవ్వరూ కనబడరు. గెరిల్లాలకు సోవియట్ వ్రజలు పూర్తి మద్దతునిస్తున్నారు. ఇలావుండగా లెహా బంధువులతోనం వెతకటానికి వెళ్లిన ముసలివాడు వాజీలకు పట్టుబడుతాడు. లెహా యెక్కడున్నదో చూపమనిఅతనిని బలవంత పెడతారు. ముసలి వానికి అప్పుడు తెలుస్తుంది లెహా గెరిల్లా నాయకుడు జాడ్ వజాన్ కూతురని లెహాను చంపేస్తామని బెదిరించి వజాన్‌ను పట్టుకోవాలని వాజీల వుద్దేశ్యం.

ముసలివాడు వాజీలను అడవిలోకి తీసుకుపోయి వారిని మోసం చేస్తాడు కాని ఒక చోట జరిగిన పోరాటంలో చనిపోతాడు. లెహా, యాంశాలు తప్పించుకుపారిపోతారు. కాని తర్వాత వాజీలు వారిని మోసం చేస్తారు. లెహా, యాంశాలు తిరుగుబాటు చేయగా వారిని వాజీలు కాల్చివేస్తారు. ఆ సమయంలో జాడ్ వజాన్ జర్మన్ ఆఫీసరు కమాండర్ మీదికి తుపాకి యెక్కుపెట్టి లెహాను తీసుకొని పారిపోతాడు

"తండ్రికోసం అన్వేషణ" అనే యీ వర్ణచలన చిత్రం సోవియట్ దేశంలోని "టైలోరస్ ఫిల్మ్" స్టూడియోలో నిర్మింపబడింది. లెవ్ గొలాబ్ దీనికి దర్శకుడు.

లెహా, యాంశాలుగా అవ్యాకొమెంకోవా, వోవా గుస్కోవ్‌లు అద్భుతంగా నటించారు. చిత్రంలో యుద్ధ కాల వాతావరణం అద్భుతంగా చిత్రింపబడింది. గెరిల్లాలు జరిపిన వీరోచిత చర్యలు చక్కగా చూపబడ్డాయి.

జూన్ 18 వ తేదీ నుండి యీ చిత్రం మద్రాసు సాహ్నా థియేటర్‌లో చూపబడుతుంది.

దీనితో పాటు "తండ్రి లోనానికి యాత్ర" అనే మరొక జాక్యుమెంటరీ చిత్రం కూడా చూపబడుతుంది. దీనిలో రోదసీపరిశోధన విశాలమహుడు కె. ఇ. త్సియోల్కొవస్కీ మొదలుకొని యిప్పటివరకూ కొనసాగిన రోదసీ పరిశోధనలగురించి చూపబడింది. ఆధునిక రోదసీనౌకలు, రోదసీ యాత్రికులకు శిక్షణనిచ్చేవిధం యిందులో చూపించబడ్డాయి.

"రూప్ సుందరి" చిత్రంలో మహిపాల్, అనితాగుహ

నేడే చూడండి! నేడే చూడండి!!

వెంకటరమణా వారి

బాలనాగమ్మ

సరికొత్త ఫిలిం

ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, అంజలి, రాజనలోచన దర్శకత్వం: వేదాంతరాఘవయ్య

సంగీతం: టి. వి. రాజు

కమల్ - హైదరాబాద్

ప్రతి రోజు 3 ఆటలు:
2.30 6.15 9.30

— ఎస్. ఎస్. వి. పి. రిలీజ్ —

(B.A.P.)

జూలై 6, 7, 8, 9 తేదీలలో
11.30 గంటలకు మార్నింగ్ షో

రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి

శభాష్ రాజా

(తెలుగు)

దర్శకత్వం: రామకృష్ణ
సంగీతం: ఘంటసాల

జగ్గయ్య, నాగేశ్వరరావు, శాంతారావు, రేలంగి, రాజనలోచన, రేలంగి, మీనాకుమారి

కమల్ - హైదరాబాద్

హస్తకళలపై చర్చ అనంతరం జిల్లా జడ్జి శ్రీ రామయ్య చౌదరి ఇలా వ్రాస్తున్నారు:—నాకు తృప్తి కలిగినది.

యోగక్షేమాల బోధకుడు మరియు జ్యోతిష సాముద్రిక శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ కె. ఎస్. స్వామి

మీ హస్తరేఖలలో మీ భవితవ్యాన్ని చూడగలగుతారు

మీ మానసిక, శారీరక, వర్తమాన సమస్యలు బాధలు తప్పించుకొని స్వయంగా కలవండి లేదా (వ్యక్తిగత సంప్రదింపులకై) తేదీ నిర్ణయానికి వ్రాయండి.

ఇ.నం. 8-4-491/10 పర్క్ పూర-లింగంపల్లి (బస్ రోడ్డు (రెడ్డి హాస్టల్ కాలేజి పైన)

ఉక్కుసామగ్రి అమ్మకం

ఒకటవ తరగతి, రెండవ తరగతి కేస్ హార్డనింగ్ మరియు డైస్టీల్ కొనుగోలుకుగాను 1964 జూలై 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. నిర్ణీత ఫారములో టెండర్లను కమర్షియల్ మేనేజర్, ది ప్రాగాటూల్స్ లిమిటెడ్, 6-6-8/82 కవాడిగూడ రోడ్డు, సికింద్రాబాద్-3 చిరునామాకు పంపవలెను. వగదు రూపంలో ఒక రూపాయి చెల్లించి చీఫ్ స్టోర్ కీపర్ నుండి టెండర్ డాక్యుమెంట్లు పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్ల అమ్మకానికి చివరి తేదీ 9-7-1964 మధ్యాహ్నం 3 గంటలు.



డిస్ట్రిబ్యూటర్లు: స్వరూప్ అండ్ సన్స్, అబిడ్స్ రోడ్ హైదరాబాద్.

ది ఆంధ్ర ఫిలిమ్ ఆర్ట్స్ అకాడెమీ, హైదరాబాద్

భారత దేశంలో ప్రథమ పర్యాయంగా తెలుగు, హిందీ చిత్రాలకు అవార్డులను ప్రకటిస్తున్నది

జూలై 12 ఆదివారం రాత్రి 8-30 గంటలకు గాంధీభవన్ థియేటర్ లో

మహత్తరమైన వినోద కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు.

1963 సంవత్సరానికి అవార్డులు పొందినవారి పేర్లు

తెలుగు చిత్రాలు:

1. కె. నాగేశ్వరరావు 2. ఎన్. టి. రామారావు 3. సావిత్రి
4. పద్మనాభం 5. ఎస్. వి. రంగారావు 6. ఘంటసాల
7. యల్. విజయలక్ష్మి 8. డి. వరప్రసాద్ 9. సదాశివబ్రహ్మం
10. సి. నారాయణరెడ్డి 11. సుశీల 12. శంకరరెడ్డి

హిందీ చిత్రాలు:

1. శ్రీధర్ 2. ప్రదీప్‌కుమార్ 3. మాలాసిన్హా
4. రహమాన్ 5. వీణ 6. లక్ష్మీకాంత్ ప్యారేలాల్
7. సురయా 8. మన్నాడే 9. అనిల్ భోపాలీ
10. ఇందర్ రాజ్ ఆనంద్ 11. కమల్ జీలాలాబాది 12. జి. సింగ్
13. ఎ.ఎ మజీద్ 14 జసి 15. ఎ. కె. పదియాడ్ వాలా

డోనర్స్ టిక్కెట్లపై ప్రవేశం: రు. 20/-, రు. 15/- రు. 10/-. రు. 5/-. రు. 3/-. రు 1/-

టిక్కెట్లు లభించే ప్రదేశాలు; ఓరియంట్ హోటల్, 3 ఏస్, బృందావన్, జాజీ మహల్ (అబిడ్స్ రోడ్), ఆయూబ్ బూట్ హౌస్, పత్తర్ గట్టి, వెంకటేశ్వరలాడ్జ్ (అడికిపూల్), ఎ-1 లేప్ (పాంపల్లి). అల్పాహోటల్.

వాణిజ్య భూమి

ఇండియన్ ఐరన్ వాటాల ధర పెరుగుదల

కలకత్తా జూలై 4

నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో ఇండియన్ ఐరన్స్ వాటాలధర మరింత పెరిగి ది అయితే ముగింపు వేళకు తిరిగి తగ్గుముఖం పట్టింది. వీటి ధర 26-50తో ప్రారంభమై 25-90కు పెరిగి చివరకు 25-78తో ముగిసింది.

ముగింపుధరలు (జూలై 4)

క్లియరు సెక్యూరిటీలు:- బిర్లా జనవరి 33-62; డన్‌లప్ రబ్బర్ 34-75; హిందూ మోటార్స్ 18-81; కాస్టిక్ విలియమ్సు 24-25 ఇండియన్ అల్యూమినియం 31 37; ఇండియన్ కార్బన్ 3-40; కె కె కాటన్ 10-94; ఇండియన్ ఐరన్ 25-78; కైపూర్ ఉక్కు 11-37; ఒరిస్సా సిమెంట్ 12-25; కేశోరాం ఇండస్ట్రీస్ 27-25; ఓరియంట్ పేపర్ 36-00, రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 11-69, టెక్ స్టైల్స్ మెషినరి 26.9.

షాన్ క్లియర్డు సెక్యూరిటీలు

బ్యాంకులు:- యునైటెడ్ (రూ 10/-లు) 7-00.

కాటన్స్:- భారత్ కామర్స్ 21-19 కౌరియా 23-31. ఎల్జిన్ 20/- జయశ్రీ 13-37. న్యూవిక్టోరియా 1-44.

జూట్:- స్టాండర్డ్ 9-62.

జనపనార:- అంగ్లో ఇండియా 1 6-00 డల్హౌసి 120-00. గ్యాంజెస్ 13-94 హుగ్లీ 14-50. కవికవ్రా 1 9-00 లాన్స్‌డౌన్ 91-00, లారెన్స్ 101-50. న్యూసెంట్రల్ 11-53 ప్రెసిడెన్సీ 4-56.

మైనింగ్:- మెటల్ కార్పొరేషన్ 6-81.

కెమికల్స్:- అల్లాయిస్ 30-00 కెమికల్స్ అండ్ ఫైబర్ 12-92 స్మిత్ స్టానిస్ట్రీట్ 13-75

ఇంజనీరింగు కంపెనీలు:- భారత్ బాల్ బేరింగు 11-87. జెస్సప్ అండ్ కంపెనీ 21.50. జె. కె. స్టీల్ 15-81 కుమార్ ధూలి 5-37, నేషనల్ ఐరన్ 6-06.

మిశ్రమజాబితా:- అల్యూమినియం కార్పొరేషన్ 12-44 బ్రిటిష్ పెయింట్స్ 22-12, అసోసియేటెడ్ బ్యాటరీ 24-08 కలకత్తా టాం 10-3 బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 9-60 గిల్లాండర్స్ 15-19: ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ 13-75, జెనరల్ లైట్స్ 7-44. గుడ్ ఇయర్ 23-12. హిందీ అల్యూమినియం 12-75 హిందుస్థాన్ గ్యాస్ 20-12. ఇండియా కార్బన్ 14-00, ఇంపీరియల్ టొబాకో 9-44 ఇండియన్ ఆక్సిజన్ 26-25. ఇండియా రబ్బర్ మాన్యు ఫాక్చరింగు 21-56; జాక్సన్ 76-00; జయశ్రీ ఇండస్ట్రీస్ 14-19: జె. కె. సింథెటిక్ 12-19: మెటల్ డిస్ట్రిబ్యూటర్స్ 9-12; మార్టిన్ బర్న్ 26-62; నేషనల్ ఇన్సులేటెడ్ కేబుల్ 23-62; రాలీస్ ఇండియా 122-50; సాహా లెస్ 14-75; యూనియన్ కార్బైడ్ 31-50; పూల్ కంబర్స్ ఇండియా 11-75.

పేపర్స్:- బెంగాల్ 26-06: నిర్పూర్ 12-00; ఇండియా పేపర్ పల్ప్ 22-00; టిటాఘర్ 14-06.

స్పిన్నింగ్:- ఇండియా స్టీంషిప్ 6-47.

సుగర్స్:- భారత్ 14-50, దర్భాంగ 8-25;

టీ:- హనిమరా 12-31; తెలియపరా 158-00.

ప్రిఫరెన్స్ వాటాలు:-

జనపనార:- కమర్ హట్టి 76-00.

మిశ్రమ జాబితా:- జార్డిన్ 55-00

నూనె గింజల మార్కెట్

బొంబాయి (జూలై 4)

నేడు కూడా బొంబాయి నూనె గింజల మార్కెట్ లో వ్యాపారం మందకొడిగానే ఉంది. ఆముదాలలో వ్యాపారం చాలా స్వల్పంగా జరిగింది. ఆముదాలు (సెప్టెంబరు) ప్రారంభం 181-50, ముగింపు 181-5 అనిసెలు (సెప్టెంబరు) ముగింపు 44-91.

హైదరాబాద్ (జూలై 4)

రెడీ ధరలు:- ఆముదాలు 74 00, అముదం 15-50. వేరుసెనగ 107-00, వేరుసెనగ తొలకపిండి 81-00

ప్రత్తి మార్కెట్

బొంబాయి (జూలై 4)

ఈస్ట్ ఇండియా కాటన్ అసోసియేషన్ స్థాపక అధ్యక్షులు ఖరీదోత్తంరాస్ ఠాకూర్ దాస్ వర్ధంతి కారణంగా నేడు బొంబాయిలోని ప్రత్తి మార్కెట్లుమూసి ఉన్నాయి.

బొంబాయి మార్కెట్

శనివారం జూలై 4

బులియన్ వెండి రేటు	247-50
పుదీన	85-00
పాదరసం	2300
కర్పూరం	32-00
లవంగాలు	300-00
రాగితుక్కు	660-00
సీసం	282-00
తగరం	296-00

నూనెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దది	62-75
నిజాం	64-00
కోరమాండల్ రకం	65-50
అనిసె పెద్దవి	48-25
చిన్నవి	47-00
ఆముదాలు (మద్రాసు)	36-50
పెద్దవి	35-50
వేరుసెనగనూనె రెడి	25-00
అవిసెనూనె	19-60
ఆముదం మొదటిరకం	16-50
రెండవ రకం	15-10
కొబ్బరినూనె	28-87
మిరియాలు	180-00

సి. ఆర్. పి. సి. సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 4

అసిస్టెంట్ సెషన్స్ జడ్జికి అడిషనల్ సెషన్స్ జడ్జి తరాపరి అపీళ్ళు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 409వ సెక్షన్‌కు రాష్ట్ర శాసనసభ నేడొక సవరణను ఆమోదించింది.

క్రిమినల్ కోర్టులు కలిపించిన నివుణుల సాక్ష్యానికి సమంజసమైన ప్రతిఫలాన్ని చెల్లించడానికి ఉద్దేశించిన మరొక సవరణను కూడా అసెంబ్లీ ఆమోదించింది.

ఈ సవరణ బిల్లును న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రతిపాదించారు. బిల్లుపై నేడు జరిగిన చర్చలో శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, ఎ. వెంకటేశ్వరరావు, సి. డి. బాయుడు పాల్గొన్నారు.

ఇంగ్లీషును అధికార భాషగా కొనసాగించడానికి ఉద్దేశించిన మరొక బిల్లుపై అసెంబ్లీ నేడు అసాధారణంగా చర్చించింది. ముఖ్యమంత్రి తిరుపతి వ్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యీ బిల్లును ప్రతిపాదించారు.

నెహ్రూ నియోజక వర్గంలో పోటీకి జనసంఘ నిర్ణయం

అలహాబాద్, జూలై 4 (పిటిఐ)

నెహ్రూ మృతిచెందిన ఫూల్ పూర్ నియోజకవర్గంనుండి లోక్ సభకు ఏర్పడిన ఖాళీ జరిగే ఉప ఎన్నికలో పోటీ చేయడానికి అలహాబాద్ జనసంఘంవారు నిర్ణయించారు.

రాజు ఆరోగ్యం: పట్టంతానుపిళ్ళై పరామర్శ

చండీగఢ్, జూలై 4 (యు ఎన్ ఐ)

మెడికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందుతున్న విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజును ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంతాను పిళ్ళై నేడు చూచివచ్చారు.

టెండరునోటీసు

వరంగల్లులోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజి. కాలేజి దిగువ ప్రాథమిక సామానులు ఒకటిగాని లేక పూర్తిగా 13-7-65 వరకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండరు టెండర్లు తేదీ 20-7-64 మధ్యాహ్నం 5 గంటలవరకు వస్తాయి. వివరములు పోస్టులు ఆఫీసు నుండి తెలియును.

1) వంటచెరుకు
2) బొగ్గులు
3) పాలు.
4) నెయ్యి
5) పప్పులు. మిర్చి చింతపండు పోపుసామానులు వగైరా.
6) మసాలం.
7) కోడిమాంసం
8) చేపలు
9) కోడిగుడ్లు.
10) కూరగాయలు
11) దుంపకూరగాయలు
12) ఇంగ్లీషు కూరగాయలు వగైరా.
13) కాఫీపొడి
14 బియ్యం

టెండరు ఫారము షెడ్యూళ్లు ఒక్కొక్కటి రు.1- పోస్టులు ఆఫీసునుండి 1-7-64 నుండి 20-7-64లోగా టెండరు ఫారము పోస్టులో పంపించవలయు. నచిన టెండరు ఒకరూపాయి అదనముగా పంపించవలయును.

వరంగల్ ప్రిన్సిపాల్

2/7/64

విజయవంతమైన 1

రాధ

ఎన్. టి. రామారావు
సూర్యకాంతం

దర్శకత్వం: చాణక్య

సాగర్ హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటల సమయాలు:

నేడే చూడండి! నేడే చూడండి!!

జంటనగరాల ప్రేక్షకులను విశేషంగా ఆకర్షిస్తున్న చిత్రం—

అశ్వరాజ వారి

శ్రీ సత్యనారాయణ మహాత్మ్యం

నటీనటులు: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, రమణారెడ్డి, శాంతారావు, రేలంగి, గిరిజ

సంగీతం: ఘంటసాల దర్శకత్వం: గోపాలరావు

ఛాయాగ్రహణం: పి. నాగేశ్వరరావు

ప్రభాత్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్ మోహన్ విజయవాడ

రోజు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30

— వాణీరిలీజ్ —

10-7-64న బ్రహ్మాండమైన విడుదల!



దీపక్: హైదరాబాద్
అంజలి: సికింద్రాబాద్

అన్నపూర్ణా వారి

డాక్టర్ చక్రవర్తి

నిష్ణాత డి.మధుసూదనరావు దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

సంగీతం రాజేశ్వరరావు

శ్రీ సాయి స్టుడియోస్ హైదరాబాద్ • నవయుగ విడుదల

పంచాయతీ బిల్లులపై స్పీకర్ రూలింగ్ రేపటికి వాయిదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 4

గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల చట్టాల సవరణ బిల్లులు సక్రమంగా ఉన్నవా అనే విషయంపై స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తమ రూలింగును పోమవారానికి వాయిదా వేశారు.

సవరణబిల్లులు పరిశీలనపట్ల శ్రీవెల్లంకి విశ్వేశ్వరరావు అభ్యంతరంపై స్పీకరు అసెంబ్లీలోని ఉభయ వర్గాల వాదాలు విన్నారు.

అసెంబ్లీ సమావేశాలను ముగించిన రోజు 1964 సంవత్సరం మే 26న గవర్నరు ఆర్డినెన్సులు జారీచేయటం చెల్లనేరదని ప్రతిపక్షానికి చెందిన శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్య, రాజగోపాలనాయుడు తదితరులు వాదించారు.

ఆంధ్రప్రదేశ్ చట్టంలోని సాధారణ నిబంధనలను అనుసరించి గవర్నరు ఉత్తరువులు వాటిని గెజెట్ లో ప్రకటించిన వాటినుండి అమలులోకి వస్తాయని వ్యాయశాఖ మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంలో సభముగింపు ఉత్తరువు మే 21 న గెజెటులో ప్రకటనజరిగింది. ఆర్డినెన్సుకుసంబంధించిన ప్రకటన మే 27వ తేదీనుండి.

మే 26వ తేదీ మధ్యాహ్నం సభ ముగింపుఉత్తరువుపై నగవర్నరునంతకం చేశారని, వాటి మధ్యాహ్నమే ఆర్డినెన్సులు జారీచేయబడివాయని వివరిస్తూ రాజభవన్ నుండి వచ్చిన లేఖను స్పీకరు చదివివినిపించారు.

ఈ రెండు ఉత్తరువులు అమలులోకి వచ్చిన సమయం నిర్దేశించబడనందువల్ల గవర్నరు ఆమోదించిన సమయంలో నిమిత్తం లేకుండా అమలులోకి వచ్చినట్టు భావించవలసి వస్తుందని శ్రీ విశ్వనాథం చెప్పారు.

సభను ముగించడం ఆర్డినెన్సులు ప్రకటించడం ఏక కాలంలో జరగడంవల్ల ఆర్డినెన్సులు చెల్లనేరని పరిస్థితి ఉత్పన్నమైందని శ్రీ పి. రాజగోపాల్ నాయుడు (స్వతంత్ర) అన్నారు రాజ్యాంగంలోని 213వ నిబంధనను అనుసరించి ముందుగా రాష్ట్రపతి ఆమోదమును పొందనందువల్ల ఆర్డినెన్సులు, బిల్లులు చెల్లనేరవని మరొక స్వతంత్ర సభ్యుడు శ్రీ రామచంద్రరావు దేశపాండే వాదించారు.

వ్యాయశాఖ మంత్రి మాట్లాడుతూ రెండు ఆర్డినెన్సులలోను, బిల్లులలోను రాష్ట్రాల జాబితాలోని అంశాలే ఉన్నాయి గనుక ముందుగా రాష్ట్రపతి అనుమతి పొందవలసిన అవసరంలేదని అన్నారు. మూలచట్టంలో ఉన్నది జాబితాలోని అంశాలు ఉన్నందున దానికి రాష్ట్రపతి అనుమతిని పొందామన్నారు.

గవర్నర్ ఆర్డినెన్సులపై సంతకం చేసేటప్పుడు అసెంబ్లీ సమావేశంలో లేదని ఆయనకు స్పష్టంగా తెలుసునని, ఈ విషయంలో ఆయన నిర్ణయమే తుది నిర్ణయమని అన్నారు.

స్పీకర్ మాట్లాడుతూ ఈ బిల్లులు సక్రమంగాలేవని తాము నిర్ణయించిన పక్షంలో రాగల చట్ట సంబంధమైన పరిణామాలను దృష్టిలో ఉంచుకోవాలని, ఇదివరకే జరిగిపోయిన పంచాయతీ ఎన్నికలన్నీ చెల్లకుండా పోగలవని అన్నారు. పైగా ఆర్డినెన్సులు సక్రమంగా ఉన్నాయా అనేది నిర్ణయించేహక్కు సభకు ఉన్నదా అన్నారు. ఆర్డినెన్సులు చెల్లని పక్షంలో బిల్లులు సక్రమంగా ఉన్నవా లేదా అనేది పరిశీలించవచ్చునని అన్నారు.

శ్రీ విశ్వనాథం మాట్లాడుతూ ఈ విషయం నిర్ణయించడానికి సభకు సంపూర్ణాధికారం ఉందన్నారు. చట్ట సంబంధమైన పరిణామాల గురించి మనం దిగులుచెందవలసిన పనిలేదని అన్నారు.

భగ్నప్రేమికుని దారుణకృత్యం

హైదరాబాద్, జూలై 4

నిన్న యర్రగడ్డ అమన్ థియేటర్ వద్దుల క్వార్టర్స్‌లో కపకరత్నమ్మ (25) అనే వర్సు గొంతుకలోన వరపయ్య అనే యువకుడు కత్తితోపొడిచి, ఆ తరువాత ఆత్మహత్యా ప్రయత్నంగా అదే కత్తితో తన గొంతుకలో పొడుచుకున్నాడు.

వరపయ్య ప్రేమను వద్దు కపకరత్నమ్మ తిరస్కరించినట్టు తెలుస్తోంది.

సమాచారం అందిన వెంటనే సైఫాబాద్ పోలీస్ అసిస్టెంట్ కమిషనర్, ఆ ప్రదేశానికి వెళ్ళి, బాధితురాలిని ఉస్మానియా జనరల్ ఆసుపత్రితో చేర్పించారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

హత్యా ఆత్మహత్యా ప్రయత్నాలపై పోలీసులు, యువకునిపై కేసు రిజిస్టరు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్

తెలంగాణ యిరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, నారాయణగూడ, హైదరాబాద్-27

టెండరు పొడిగింపు తేది

నం: టన నెం. 4 of 64-65

ఈ పత్రికలో లోగడ ప్రకటించబడిన టెండరు వివరములలో తేదీలు ఈక్రిందివిధముగా పొడిగింపబడినవి.

వరుస సంఖ్య	పని పేరు	టెండరు ప్రతుల విలువ	ధరావత్తు సొమ్ము	సెక్యూరిటీ డిపాజిట్టు	పని పూర్తి చేయు కాలము	టెండరు ప్రతుల పొందే తేదీలు	టెండరుపుచ్చుకొను తేదీ
1.	లంకాసాగర్ డాము దానికి సంబంధించిన కట్టడముల నిర్మాణము రాజగూడెం గ్రామం. మధిర తాలూకా ఖమ్మం జిల్లా.	రూ. 54.06	రూ. 56.600	రూ. 56 800	20 నెలలు	15-7-1964 నుండి 3-8-1964 వరకు	4-8-1964 3 గంటల (వగలు) వరకు

ఆర్. సి. రావు.
సూపరింటెండింగ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి. తెలంగాణ యిరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్,
నారాయణగూడ, హైదరాబాద్ (ఆం. ప్ర.)

...వ
...ంచుటకు
...వికరి
...-21
...41556
...
...
...